— ప్రజా గళమే —
# స్పంద
SPANDHA NEWS
— జాతీయ తెలుగు దినపత్రిక —
Praja Galame Spanda సత్యానికి స్వరం APMUL/26/A3106

గురువారం || 8-10-2026 || సంపుటి: 1 || సంచిక: 64 || పేజీలు: 8 || వెల : రూ.5/-

Circulated From : Guntur, Vijayawada, Visakhapatnam, Prakasham, Nellore, Thirupathi, Hyderabad, Rangareddy, Medak, Karimnagar, Warangal



## నా డ్రెస్‌పై ప్రైమ్‌టైమ్ డిబేటా నమ్మలేకపోయా!

"నా దుస్తుల గురించి ఏకంగా ఆరుగురు వ్యక్తులు కూర్చొని చర్చించడం చూసి షాకయ్యా. అసలు అది జరుగుతోందంటేనే నమ్మలేకపోయా" అంటూ బాలీవుడ్ నటి కృతి సనన్ గతంలో తన రక్షాబంధన్ ప్రకటన చుట్టూ తలెత్తిన వివాదాన్ని గుర్తుచేసుకున్నారు.

8








## అనుభవమే నా గొప్ప ఆస్తి

ప్రభుత్వ అధినేతగా పాతికేళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ భావోద్వేగం

4

## రెపో రేటు 5.50 శాతానికి పెంపు

25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ

ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక

3






## డ్రగ్స్ వద్దు బ్రో!

- మంత్రుల బృందం భేటీలో కీలక నిర్ణయాలు

2



# సంక్షేమమే లక్ష్యంగా..!

రాష్ట్ర క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

- 45 రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి కమిటీ
- 'తల్లికి వందనం' లబ్ధిదారుల పెంపు..
- చనిపోయిన ఆశా వర్కర్ల కుటుంబాలకు లక్షన్నర గ్రాట్యుటీ

**విదేశీ వర్సిటీల రాకకు నూతన విధానం.. ప్రైవేటు బడుల ఏర్పాటు సరళతరం**

- హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలు పది శాతం అదనం
- గిరిజన విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఉచిత నివాస కోచింగ్
- 'ఆవాస్' సర్వేలో గుర్తించిన రెండు లక్షల మందికి భూసేకరణ



**అమరావతి (స్పంద న్యూస్):** రాష్ట్ర సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం, విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ఈ భేటీలో పెద్దపీట వేశారు. క్యాబినెట్ ఆమోదించిన తీర్మానాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు సవివరంగా వెల్లడించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే క్రమంలో ఎదురవుతున్న ఇళ్ల స్థలాల సమస్యలను కేవలం 45 రోజుల్లోగా పరిష్కరించేందుకు మంత్రులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కమిటీలో గృహ నిర్మాణ శాఖ మంత్రి, రెవెన్యూ

మిగతా 2 లో

## ఢిల్లీలో మళ్లీ ఓటు మంటలు!

జంతర్ మంతర్‌కు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న పోలీసులు



- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు అదుపులోకి
- నేలపై పడుకుని ప్రియాంక నిరసన.. బస్సులపైకి ఎక్కి ఎంపీల నినాదాలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ విపక్షాల పట్టు

..వివరాలు 4లో



## పెట్టుబడుల గమ్యస్థానం.. ఏపీ!

- మంత్రి టీజీ భరత్

2

## 'సర్'లో పేరు మిస్సయిందా?

- మళ్లీ ఓటరయ్యే ఛాన్స్!
- ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం ప్రత్యేక డ్రైవ్

4




## ఏపీ పర్యాటకంలో ఏఐ విప్లవం




- 130 భాషల్లో టూరిజం సమాచారం
- స్పెయిన్ సదస్సులో పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ ప్రసంగం
- గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడులకు ఆహ్వానం

వివరాలు 2వ పేజీలో



## రాయలసీమకు బాబు శాపం!

- కూటమి సర్కారుపై మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజం

3

## శ్రీవారి హుండీకి కాసుల వర్షం!

2

9 నెలల్లో 1,129.04 కోట్ల ఆదాయం






2

## వేగమే ప్రత్యేకత!

పరిశ్రమలకు ఏపీ స్వర్గధామం

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- సీఐఐ సదస్సులో 31 కీలక ఒప్పందాల మార్పిడి

## గోదావరి డెల్టాకు శాశ్వత విముక్తి!

- మంత్రి నిమ్మల

3



ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం, 8 అక్టోబర్ 2026



# డ్రగ్స్ వద్దు బ్రో!

**మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం**

**మంత్రుల బృందం భేటీలో కీలక నిర్ణయాలు**

**త్వరలో విశాఖలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్**

**స్కూళ్లలో ఈగల్ క్లబ్లు.. కాలేజీల్లో టౌన్ హాల్ మీటింగులు**

**మోదీ 25 ఏళ్ల సేవలకు గుర్తుగా ఆలయంలో లోకేష్ పూజలు**

**అమరావతి (స్పంద న్యూస్):** రాష్ట్రంలో మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. యువత భవితను కాపాడేందుకు సమిష్టిగా అడుగులు వేయాలని నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన వజ్రసంకల్పం నెరవేరాలని ఆకాంక్షిస్తూ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన మంత్రుల బృందం సోమవారం ఉండవల్లిలో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. డ్రగ్స్ పై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హైస్కూళ్లలో 'ఈగల్ క్లబ్'లు, కాలేజీల్లో 'టౌన్ హాల్' సమావేశాలు నిర్వహించాలన్నారు. యువతను జాగృతం చేసేందుకు 'డ్రగ్స్ వద్దు బ్రో', గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం' వంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సింథటిక్ డ్రగ్స్ కట్టడికి పంజాబ్ విధానాలను అధ్యయనం చేయాలని, సమన్వయం కోసం త్వరలో విశాఖలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఒడిశా సరిహద్దుల్లో డ్రోన్లతో నిఘా పెంచాలని, అవగాహన కోసం 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ వివరిస్తూ.. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయించిన 20 మెడికల్ షాపులను సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ రవాణాను పసిగట్టేందుకు 36 సుశిక్షిత జాగిలాలు, రాపిడ్ కిట్స్ వాడుతున్నామని, పదేపదే నేరాలకు పాల్పడుతున్న 192 మంది రిపీట్ అఫెండర్స్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ భేటీలో మంత్రులు సత్యకుమార్, కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డా తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు ప్రసాదించు..

గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మంత్రి నారా లోకేష్ భగవంతుడిని ప్రార్థించారు. దేశం అన్నిరంగాల్లో నెంబర్ వన్‌గా నిలవాలన్న ఆయన లక్ష్యం నెరవేరాలని ప్రార్థిస్తూ అమరావతిలోని వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ ప్రస్థానాన్ని 'సేవా సంకల్ప్ యాత్ర'గా నిర్వహించడం దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న అలుపెరగని కృషికి నిదర్శనమని లోకేష్ కొనియాడారు.

# సంక్షేమమే లక్ష్యంగా!

(మొదటి పేజీ తరువాయి..)

శాఖ మంత్రితో పాటు మరొక మంత్రి సభ్యుడిగా ఉంటారు. లేఅవుట్లలో ఖాళీగా ఉన్నవి, లబ్ధిదారులు వద్దనుకున్న రిజిస్టర్డ్ స్థలాల కేటాయింపులను రద్దు చేసి.. వాటిని అర్హులకు ఎలా పంపిణీ చేయాలనే అంశంపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది. దానికి తోడు, ఇటీవల జరిగిన 'ఆవాస్' సర్వేలో గుర్తించిన రెండు లక్షల మందికి భూసేకరణ ఎలా చేయాలన్న అంశాన్ని కూడా ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

### 68 లక్షల మందికి 'తల్లికి వందనం'..

రాష్ట్రంలోని విద్యార్థులకు అండగా నిలిచే 'తల్లికి వందనం' పథకాన్ని ప్రభుత్వం మరింత విస్తరించింది. కొత్తగా 58,601 మంది అర్హులను ఈ పథకంలో చేర్చడంతో.. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 68,05,791 కి చేరుకుంది. వీరికి ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా గతంలో కేటాయించిన పది వేల నూట ఇరవై కోట్ల బడ్జెట్‌ను.. పది వేల రెండు వందల ఎనిమిది కోట్లకు పెంచుతూ మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో ఉంటున్న విద్యార్థుల డైట్ ఛార్జీలను ప్రభుత్వం పది శాతం మేర పెంచింది. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయంతో.. రాష్ట్రవ్యాప్తంగా 6,28,409 మంది విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన భోజనం అందనుంది. ఈ పెంపును అక్టోబర్ ఒకటో తేదీ నుంచే అమల్లోకి తెచ్చారు. విశాఖపట్నంలోని మరికవలస ఏపీ గిరిజన సంక్షేమ గురుకులంలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఆమోదం లభించింది. ఇక్కడ ఏటా ఆరు వందల మంది (మూడు వందల మంది బాలురు, మూడు వందల మంది బాలికలు) ఇంటర్ విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఉచిత నివాస కోచింగ్ ఇస్తారు. దీని ద్వారా జాతీయ స్థాయి అత్యున్నత విద్యాసంస్థల్లో గిరిజన విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు మార్గం సుగమం కానుంది.

### ఆశా వర్కర్లకు లక్షన్నర గ్రాట్యుటీ..

విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయే ఆశా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారు సర్వీసులో పూర్తి చేసిన ప్రతి సంవత్సరానికి ఐదు వేల రూపాయల చొప్పున గరిష్ఠంగా లక్షన్నర రూపాయల వరకు గ్రాట్యుటీ చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ఈ ఏడాదికి దీనికోసం రెండు కోట్లకు పైగా నిధులను కేటాయించింది. అలాగే బాపట్ల జిల్లా రేపల్లెలోని ముప్పై పడకల ఆసుపత్రిని వంద పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ, అదనంగా 66 పోస్టులను మంజూరు చేసింది.

### విదేశీ వర్సిటీల రాకకు నూతన విధానం..

రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు, నాణ్యమైన ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఏర్పాటును ఆకర్షించేందుకు సరికొత్త విధానాన్ని (పాలసీ) క్యాబినెట్ ఆమోదించింది. ఈ విధానం ద్వారా మన విద్యార్థులకు ప్రపంచ స్థాయి నాణ్యమైన చదువు రాష్ట్రంలోనే అందుబాటులోకి రానుంది. అలాగే, ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటు నిబంధనలను సైతం ప్రభుత్వం సరళతరం చేసింది. దీనికోసం విద్యా చట్టంలో సవరణలకు ఆర్డినెన్స్ తీసుకురానుంది. ఉద్యాన పంటల సమగ్ర సమాచారాన్ని సేకరించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు



'ఏపీహెచ్ఐఎంఎస్' అనే కొత్త వ్యవస్థను తీసుకురానున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో దీర్ఘకాలిక భూ ఆక్రమణల క్రమబద్ధీకరణ, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) అతిథి గృహానికి భూమి కేటాయింపునకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. కడప జిల్లా పాతూరులో కన్నేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఏడు ఎకరాల పైచిలుకు భూమిని ఉచితంగా బదలాయించేందుకు, ప్రకాశం జిల్లా కొండేపిలో బీసీ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణానికి ఏడు ఎకరాల కేటాయింపునకు కూడా ఆమోదం లభించింది.

### ప్రధాని మోదీకి క్యాబినెట్ అభినందనలు

గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా.. ప్రభుత్వ అధినేత హోదాలో వరుసగా పాతికేళ్ల పాటు సుదీర్ఘ ప్రజాసేవ పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేకంగా అభినందనలు, ప్రశంసలు తెలుపుతూ తీర్మానం చేసింది. ఆయన నాయకత్వంలో దేశంలో మౌలిక వసతులు అభివృద్ధి చెందాయని, సాంకేతికత ఆధారిత పాలన పెరిగిందని, విదేశాంగ విధానంలో అద్భుతమైన దౌత్య నైపుణ్యంతో దేశ ప్రతిష్టను ప్రపంచస్థాయికి తీసుకెళ్లారని క్యాబినెట్ కొనియాడింది.

# పెట్టుబడుల గమ్యస్థానం.. ఏపీ!

**■ మంత్రి టీజీ భరత్**

**విశాఖపట్నం (స్పంద న్యూస్):** రాష్ట్రంలో పెట్టుబడులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేలా ప్రభుత్వం పనిచేస్తోందని వాణిజ్య, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. విశాఖపట్నం గంభీరంలోని ఐఐఎం ప్రాంగణంలో బుధవారం జరిగిన 31వ ప్రాంతీయ పెట్టుబడుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పెట్టుబడిదారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశామన్నారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల ప్రణాళికను సిద్ధం చేశామని, వీటిద్వారా 9.3 లక్షల ఉద్యోగాలు వస్తాయని మంత్రి తెలిపారు. ఇప్పటికే 5 లక్షల కోట్ల విలువైన 257 ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఫోర్బ్స్ నివేదికల ప్రకారం దేశంలోని మొత్తం ప్రతిపాదిత పెట్టుబడుల్లో 25.3 శాతం (నాలుగో వంతు) వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే కావడం విశేషం. ఈ సదస్సులో భాగంగా 92,000 ఉద్యోగాలకు అవకాశం ఉన్న 21,498 కోట్ల విలువైన 31 ఒప్పందాలు కుదుర్చుకోగా, 5,000 కోట్ల ప్రాజెక్టులకు




శంకుస్థాపనలు జరిగాయి.

అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ స్థాపిస్తోంది. దీనివల్ల 55,000 మందికి ఉపాధి లభిస్తుంది. అలాగే గూగుల్ 15 బిలియన్ డాలర్లతో, రిలయన్స్ 17 బిలియన్ డాలర్లతో ఏఐ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. 2030 నాటికి డేటా సెంటర్ల సామర్థ్యం 6.5 గిగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. స్టీల్, ఏఐ, డేటా సెంటర్లు, డ్రోన్, స్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ సిటీలతో విశాఖను సరికొత్త గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వెల్లడించారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ జరగనుందని ప్రకటించారు. ఈ భారీ సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఐఐఎం ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# ఏపీ పర్యాటకంలో ఏఐ విప్లవం!

**స్పెయిన్ సదస్సులో పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ ప్రసంగం**

**గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం**

**130 భాషల్లో టూరిజం సమాచారం**

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు.. పర్యాటకులకు పూర్తి వివరాలు**




**అమరావతి (స్పంద న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త శకానికి నాంది పలికామని, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతతో పర్యాటకులకు అద్భుతమైన సేవలు అందించబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్పెయిన్‌లోని సెవిల్లె వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ 'టూరిజం ఇన్నోవేషన్ సమ్మిట్-2026'లో ఆయన ప్రసంగించారు. గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం సందర్శకులుగానే కాకుండా.. భాగస్వాములుగా ఏపీకి రావాలని ఆయన ఈ వేదిక నుంచి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఎక్స్‌ప్లర్జర్ సంస్థ రూపొందించిన 'నివు ఏఐ' ప్లాట్‌ఫారమ్ సేవలతో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 100కు పైగా ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాలలో 'ఆస్క్ ఏఐ' పేరుతో ఏర్పాటు చేసే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా 130 భాషల్లో పర్యాటకులు ఉచితంగా సమాచారం పొందవచ్చన్నారు. దీనికోసం ఎలాంటి యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ విధానం ఇప్పటికే విజయవంతమైందని, తొలిదశలో 30 ప్రధాన గమ్యస్థానాల్లో ఈ సేవలు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి 'క్వాంటం టెక్నాలజీ' కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. తిరుమల పుణ్యక్షేత్రం, అమరావతి బౌద్ధ వారసత్వం, గండికోట అందాలు, మారేడుమిల్లి, అరకు అడవులు, విశాఖ తీర ప్రాంతాలతో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక వైవిధ్యాన్ని ప్రపంచ ప్రతినిధుల ముందు ఆయన కళ్లకు కట్టారు. అంతకుముందు సదస్సులో పర్యాటక శాఖ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.



# రాష్ట్రాన్ని గర్వపడేలా చేశారు!

**ఆసియా క్రీడల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు**

**రాష్ట్రానికి 3 స్వర్ణాలు సహా మొత్తం 8 పతకాలు**

**సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన క్రీడాకారులు**

**క్రీడారంగానికి పూర్తి ప్రోత్సాహం అందిస్తామన్న సర్కారు**

**అమరావతి (స్పంద న్యూస్):** 2026 ఆసియా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని ఖ్యాతి తెచ్చిపెట్టిన క్రీడాకారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఆసియా క్రీడల పతక విజేతలు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సాధించిన పతకాలను పరిశీలించిన సీఎం.. వారి అత్యుత్తమ ప్రదర్శనను ఎంతగానో కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై మాతృభూమి పేరును సగర్వంగా నిలబెట్టిన క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయంగా మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ప్రముఖ క్రీడాకారులు శ్రీ చరణి, గణేష్ మణిరత్నం, ధీరజ్ బొమ్మదేవర, వెన్నం జ్యోతిసురేఖ ఉన్నారు. మొత్తంగా 3 రకాల క్రీడాంశాల్లో 3 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్యాలతో సహా మొత్తం 8 పతకాలను మన రాష్ట్ర క్రీడాకారులు కైవసం చేసుకున్నారని సీఎం చంద్రబాబుకు శాప్ ఎండీ భరణి ఈ భేటీలో సవివరంగా వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా ప్రభుత్వం తరఫున పూర్తి ప్రోత్సాహం, అవసరమైన అత్యుత్తమ మౌలిక సదుపాయాలు అందిస్తామని ముఖ్యమంత్రి క్రీడాకారులకు భరోసా ఇచ్చారు.

# వేగమే ఏపీ ప్రత్యేకత!




**పరిశ్రమలకు రాష్ట్రం స్వర్గధామం**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విశాఖపట్నం (స్పంద న్యూస్):** వేగమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న వెంటనే అనుమతులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, దీంతో పెట్టుబడులు, కొత్త పరిశ్రమలకు రాష్ట్రం అక్షరాలా స్వర్గధామంగా మారుతోందని ఆయన ఉద్ఘాటించారు. బుధవారం విశాఖపట్నంలోని ఐఐఎం ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన 31వ సీఐఐ ప్రాంతీయ భాగస్వామ్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ని అవరోధాలు వచ్చినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అద్భుత నాయకత్వంలో భారతదేశం 7.8 వృద్ధి రేటుతో అప్రతిహతంగా ముందుకెళుతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. 25 ఏళ్లుగా ఒక్కరోజు కూడా విరామం తీసుకోకుండా నిరంతరం దేశ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న ప్రధానికి ఈ సదస్సు వేదికగా ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆలోచనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో శరవేగంగా పయనిస్తోందన్నారు. ఈ ప్రగతి ప్రయాణంలో యువనేత నారా లోకేష్ ప్రధాన శక్తిగా మారారని ఆయన ప్రశంసించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమయమే అతిపెద్ద పెట్టుబడి అని రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. పెట్టుబడిదారులకు ప్రాజెక్టులను వీలైనంత వేగంగా ప్రారంభించడమే అత్యంత కీలకమని, అందుకే ఏపీఐఐసీ ఏకగవాక్ష (ఒకే వేదిక) విధానం ద్వారా కేవలం 6 నుంచి 12 నెలల్లోనే అనుమతుల ప్రక్రియను పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో వేగంగా పరిశ్రమలు స్థాపించేందుకు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక ముఖద్వారంగా విశాఖపట్నం ఎంతో గుర్తింపు పొందుతోందని, ఇక్కడ అన్ని రంగాలు ఊహించని వేగంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో వివిధ సంస్థలతో కుదుర్చుకున్న 31 భారీ ఒప్పందాలను కేంద్ర మంత్రి సమక్షంలో పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు లాంఛనంగా మార్చుకున్నారు. అనంతరం సదస్సులో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనశాలలను కేంద్ర మంత్రి ప్రారంభించి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ విశేష కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, సీఐఐ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం, 8 అక్టోబర్ 2026

# గోదావరి డెల్టాకు శాశ్వత విముక్తి!

- ముంపు సమస్య పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ
- 13.4 కోట్లతో లైడార్ సర్వే పూర్తి.. సిద్ధమవుతున్న డీపీఆర్
- ఈస్టర్న్, సెంట్రల్ డెల్టాలకు భారీగా నిధుల ప్రతిపాదన
- మంత్రి నిమ్మల



**విజయవాడ (స్పంద న్యూస్):** గోదావరి డెల్టా ప్రాంత రైతాంగాన్ని ఏళ్ల తరబడి పీడిస్తున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. డెల్టా ఆధునీకరణ కోసం పకడ్బందీ సమగ్ర కార్యాచరణను రూపొందిస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. వరద ముప్పు నుంచి పంటలను కాపాడేందుకు 13.4 కోట్ల రూపాయల వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లైడార్ సర్వే ఆధారంగా పక్కా డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. విజయవాడలోని ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం గోదావరి డెల్టా ఆధునీకరణపై ఆయన సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ తో పాటు ఐఐఎస్‌సీ టెక్నాలజీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఈస్టర్న్, సెంట్రల్ డెల్టాలకు భారీగా నిధులు..

గోదావరి డెల్టా ఆధునీకరణలో భాగంగా ఇప్పటికే వివిధ ప్రాంతాలకు నిధుల కేటాయింపుపై అధికారులు స్పష్టత ఇచ్చారు. ఈస్టర్న్ డెల్టా అభివృద్ధి కోసం 1,137 కోట్లు, సెంట్రల్ డెల్టా కోసం 1,268 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇదే క్రమంలో వెస్టర్న్ డెల్టాకు సంబంధించిన అంచనాలను కూడా ఏమాత్రం జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను ఆయన కఠినంగా ఆదేశించారు.

### కాలువలు, డ్రెయిన్ల ప్రక్షాళనపై ఫోకస్..

డెల్టా ఆధునీకరణ పనుల్లో ప్రధానంగా కాలువలు, డ్రెయిన్లు, బండ్‌ల స్థాయి పెంపు, డీసిల్టింగ్ (పూడికతీత), లాకులు, షట్టర్ల మరమ్మతులు తదితర అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులకు సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికతో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా మారిన సీ మౌత్‌ల (సముద్ర ముఖద్వారాల) వద్ద డ్రెడ్జింగ్ పనులకు సంబంధించి సమగ్ర ప్రణాళికను తక్షణమే రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముంపు నివారణకు ఈ డ్రెడ్జింగ్ పనులు అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ముఖ్యంగా గోదావరి దిగువ ప్రాంతాల్లోని ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, నరసాపురం, భీమవరం తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద తీవ్రతను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల మీదుగా సముద్రంలో కలిసే డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడికను ఎప్పటికప్పుడు పూర్తిగా తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నిమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన పాత లాకులు, అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పూర్తిగా పాడైపోయి మరమ్మతులకు నోచుకోని చోట మాత్రం ఏమాత్రం రాజీ పడకుండా కొత్త నిర్మాణాలు చేపట్టే అంశంపై సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.

# రాయలసీమకు బాబు శాపం!

**కూటమి సర్కారుపై మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజం**

**వైఎస్సార్, జగన్ పనులకు బాబు, పవన్ క్రెడిట్ చోరీ**

**4 సార్లు సీఎంగా ఉండి సీమకు చేసిందేమీ లేదు**



**నగరి (స్పంద న్యూస్):** రాయలసీమ అభివృద్ధి, హార్టికల్చర్ హబ్, ఫ్రూట్ బౌల్ అంటూ పచ్చి అబద్ధాలతో కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మభ్యపెడుతోందని మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరని శాపంగా మారారని మండిపడ్డారు. సోమవారం నగరిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి నేతల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 4 సార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు రాయలసీమకు చేసిన మేలు శూన్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్, మాజీ సీఎం జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రాజెక్టులను తామే చేసినట్లు చూపుతూ చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. మరోవైపు సీబీఐ దర్యాప్తులో తిరుమల లడ్డూలో వాడిన నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వు కలవలేదని తేలిందని రోజా గుర్తుచేశారు. అలాగే మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుతో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని కోర్టులతో పాటు సీబీఐ తేల్చినప్పటికీ.. కూటమి నేతలు ఇంకా వైఎస్సార్‌సీపీపైనా, జగన్‌పైనా నిందలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలతో హిందూ భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని రోజా డిమాండ్ చేశారు. దేవుడిని రాజకీయం చేసినందుకు శ్రీ వేంకటేశ్వరస్వామితో పాటు మాజీ సీఎం జగన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆమె పట్టుబట్టారు.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

**25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ**

**ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక**

**ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం**

**'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు**

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**

**ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు**

**ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 07:** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.75 శాతానికి చేరాయి.ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దీంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జులైలో ఇది 4.45 శాతంగా ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపో రేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపో రేటు పెరగొచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, మార్కెట్లలో మారుతున్న రిస్కుల నేపథ్యంలో ముందస్తు చర్య తీసుకోవడం మంచిదని ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావం, అక్టోబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కూడా రబీ పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు తెలిపారు. మరోవైపు రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.



# శ్రీవారి హుండీకి కాసుల వర్షం!

**9 నెలల్లో 1,129.04 కోట్ల ఆదాయం**

**జూలై నెలలో అత్యధికంగా 140.25 కోట్ల కానుకలు**

**సెప్టెంబర్ 10న ఒక్కరోజే 6.94 కోట్ల కలెక్షన్**

**తిరుమల (స్పంద న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి హుండీకి కాసుల వర్షం కురుస్తోంది. అశేష సంఖ్యలో తరలివస్తున్న భక్తులు సమర్పించుకుంటున్న కానుకలతో శ్రీవారి ఆదాయం భారీగా పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు కేవలం 9 నెలల వ్యవధిలోనే స్వామివారి హుండీ ద్వారా ఏకంగా రూ. 1,129.04 కోట్ల ఆదాయం సమకూరినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వర్గాలు వెల్లడించాయి. నెలల వారీగా శ్రీవారి హుండీ ఆదాయం వివరాలను పరిశీలిస్తే.. జూలై నెలలో అత్యధికంగా రూ. 140.25 కోట్ల కానుకలు వచ్చాయి. ఆ తర్వాత ఆగస్టు నెలలో రూ. 137.44 కోట్లు, జూన్ నెలలో రూ. 128.30 కోట్లు, సెప్టెంబర్ నెలలో రూ. 126.41 కోట్ల ఆదాయం సమకూరింది. వేసవి సెలవులు, పండుగల సీజన్ కావడంతో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల రద్దీ గణనీయంగా పెరగడమే ఈ భారీ ఆదాయానికి కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 10వ తేదీన ఒక్కరోజే స్వామివారి హుండీ ద్వారా ఏకంగా రూ. 6.94 కోట్ల ఆదాయం రావడం విశేషం. దేశవిదేశాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడంతో శ్రీవారి హుండీ ఆదాయం మునుపెన్నడూ లేని విధంగా గణనీయంగా పెరిగిందని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బ్రహ్మోత్సవాలు, వరుస సెలవులు ఉండటంతో స్వామివారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై ప్రధాని పేరిట పూజలు!

**మోదీ 25 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా ఖడ్గమాల అర్చన**

**పవన్ కల్యాణ్ ఆదేశాలతో నిర్వహించిన ఎంపీ లింగమనేని రమేశ్**

**'వికసిత్ భారత్' లక్ష్యం నెరవేరాలని దుర్గమ్మకు ప్రార్థన**



**విజయవాడ (స్పంద న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా ప్రస్థానం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ కనకదుర్గమ్మవారి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రధానికి ఆయురారోగ్యాలతో పాటు, దేశాన్ని 'వికసిత్ భారత్' వైపు నడిపించే శక్తిసామర్థ్యాలు లభించాలని కోరుతూ ప్రధాని పేరిట విశిష్టమైన ఖడ్గమాల అర్చన చేయించారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మొదలైన మోదీ ప్రస్థానం 2014 నుంచి భారత ప్రధానిగా మొత్తం 25 ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో దేశ సేవలో నిరంతరం శ్రమిస్తున్న ఆయనకు అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని ఎంపీ లింగమనేని కోరుకున్నారు. భారతదేశం మరింత సుసంపన్నమైన, ఆత్మనిర్భరమైన దేశంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఖడ్గమాల అర్చన ప్రసాదం, చిత్రపటం, శేష వస్త్రాలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపుతున్నట్లు లింగమనేని రమేశ్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, జనసేన నేతలు అమ్మిశెట్టి వాసు, ఠాకూర్ అజయ్ వర్మ, ఆలయ పాలక మండలి సభ్యులు ఎం.రామబ్రహ్మం, పద్మావతి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రస్థానం.. దేశానికి స్ఫూర్తి!

## పాతికేళ్ల పాలన పూర్తిపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం

**అమరావతి (స్పంద న్యూస్):** ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా మొదలైన ఆయన ప్రయాణం దేశానికే ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మోదీ ప్రస్థానం క్రమశిక్షణ, పట్టుదల, ప్రజాసేవ పట్ల అంకితభావానికి నిదర్శనమని కీర్తించారు. గుజరాత్ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మోదీ.. ఆ తర్వాత జాతీయ స్థాయిలో వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించారని మంత్రి గుర్తుచేశారు. పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక సాయం, జన్‌ధన్ ఖాతాలతో బ్యాంకింగ్ సేవలు, ప్రత్యక్ష నగదు బదిలీ, డిజిటల్ చెల్లింపుల వంటి విప్లవాత్మక చర్యలతో ప్రధాని సామాన్యుల జీవితాల్లో గొప్ప మార్పులు తెచ్చారని ప్రశంసించారు. పేదలకు గృహాలు, తాగునీరు, ఆరోగ్య సేవలతో పాటు మహిళా సాధికారత, యువతకు నైపుణ్యాభివృద్ధికి మోదీ పెద్దపీట వేశారన్నారు. మౌలిక వసతుల కల్పన, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహంతో అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్టను అమాంతం పెంచారని అచ్చెన్నాయుడు కొనియాడారు.

2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే సంకల్పం ప్రధాని దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఈ లక్ష్య సాధనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ తనవంతు భాగస్వామ్యం అందిస్తుందని స్పష్టం చేశారు. మోదీ నిండు ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు.



స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం, 8 అక్టోబర్ 2026



# అనుభవమే నా గొప్ప ఆస్తి

**ప్రభుత్వ అధినేతగా పాతికేళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ భావోద్వేగం**

**'ఈ 25 ఏళ్ల అనుభవం నాది కాదు.. దేశానికే చెందుతుంది'**

**'దేశం నాకు ఎంతో ఇచ్చింది.. అందుకే నా బాధ్యత మరింత ఎక్కువ'**

**'విజయాలు వినయాన్ని.. వ్యతిరేకత ప్రజాస్వామ్య శక్తిని నేర్పింది'**

**మోదీ పాతికేళ్ల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** గుజరాత్ ముఖ్యమంత్రిగా మొదలైన ప్రయాణం.. దేశ ప్రధానమంత్రిగా కొనసాగుతున్న ప్రస్థానం.. ప్రభుత్వ అధినేతగా నిరంతరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ, వ్యక్తిగత జీవితంలోని అనుభవాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజ రాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. 2014 నుంచి ప్రధానమంత్రిగా కొన సాగుతూ బుధవారంతో ప్రభుత్వ అధినేతగా పాతికేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ.. తన 25 ఏళ్ల అనుభవమే అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. ఆ అనుభవం వ్యక్తిగతంగా తనది కాదని, దేశానికే చెందుతుందని చెప్పారు. తన ప్రయాణం వ్యక్తిగత ఆశయాలతో కాకుండా ఒక లక్ష్యంతో సాగిందని పేర్కొంటూ.. ప్రజల విశ్వాసమే ఇంతకాలం సేవ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. తన చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్న మోదీ.. నేర్చుకోవాలనే తపన చిన్నప్పటి నుంచే తనలో ఉందన్నారు. జీవితంలోని ప్రతి సంఘటన ఏదో ఒక పాఠాన్ని నేర్పిందని, నేటికీ తనను తాను విద్యార్థిగానే భావిస్తానని చెప్పారు. విజయాలు, పరాజయాలు, విమర్శలు, వ్యతిరేకత.. అన్నింటి నుంచీ నేర్చుకుంటూ ముందుకు సాగినట్లు వివరించారు. ప్రజల విశ్వాసం తనకు బలాన్నిస్తే, వ్యతిరేకత ప్రజాస్వామ్య విలువలను మరింత లోతుగా అర్థం చేసుకునేలా చేసిందని పేర్కొన్నారు. దేశం తనకు ఎంతో ఇచ్చిందని, అందుకే దేశం పట్ల తన బాధ్యత మరింత ఎక్కువని మోదీ అన్నారు. 25 ఏళ్ల పాటు ప్రభుత్వ అధినేతగా కొనసాగుతానని తాను ఎన్నడూ ఊహించలేదని పేర్కొన్నారు. ప్రజలు, భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏతోపాటు తన ప్రయాణంలో భాగమైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలన్న లక్ష్యానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. మరోవైపు మోదీ 25 ఏళ్ల నిరంతర నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కేంద్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన పాలనా ప్రస్థానం నుంచి ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ.. 'దేశమే ప్రథమం-పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు సాగుతున్నారని తీర్మా నంలో పేర్కొంది. సంక్షేమం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, ఆర్థిక సంస్కర ణలు, జాతీయ భద్రత తదితర రంగాల్లో మోదీ నాయకత్వాన్ని కేబినెట్ కొనియాడింది. ఇదే సమావేశంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దీర్ఘకాలిక ఈక్విటీ పెట్టుబడులను అందించేందుకు రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినె ట్ ఆమోదం తెలిపింది. అలాగే రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో సమన్వయం, ప్రణాళిక, ప్రాజెక్టుల మదింపు కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకూ పచ్చజెండా ఊపింది.

# పెట్రోల్ బంక్ సీలింగ్‌కు వెళ్లిన అధికారి దారుణ హత్య!

**ముంబై, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** విధుల నిర్వహణలో భాగంగా పెట్రోల్ బంక్‌ను సీల్ చేసేందుకు వెళ్లిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ మేనేజర్‌ను బంకు యజమాని కుమారుడు కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన ఘాతుకం మహారాష్ట్రలో చోటుచేసుకుంది. హింగోలి జిల్లా చోంధి ప్రాంతంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును సాంకేతిక సమస్యల కారణంగా గత మూడు నెలలుగా మూసివేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 6న ఐఓసీ సేల్స్ మేనేజర్ మహేష్ షెల్కే తన బృందంతో కలిసి బంకును అధికారికంగా సీల్ చేయడానికి అక్కడకు వెళ్లారు. ఈ సమయంలో బంక్ ఆపరేటర్ సాహెబ్రావ్ పాండవీర్ కుటుంబ సభ్యులు తమకు బంకును పునఃప్రారంభించేందుకు మరో నెల రోజుల వ్యవధి ఇవ్వాలని కోరగా, ఇందుకు అధికారులు నిరాకరించారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన ఆపరేటర్ కుమారుడు ఉమేష్ పాండవీర్, అధికారి మహేష్ షెల్కేపై కత్తితో ఏడుసార్లు విచక్షణారహితంగా దాడి చేశాడు. కడుపు, వీపు, ముఖ భాగాలపై తీవ్ర గాయాలవ్వడంతో షెల్కే అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. ఘటన అనంతరం నిందితులు కార్లలో పరారవ్వగా, కురుంద పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైంది. నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఈ దారుణ హత్యను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ అర్విందర్ సింగ్ సాహ్నీ తీవ్రంగా ఖండించారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ సైతం ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితుడి కుటుంబానికి పెట్రోలియం మంత్రిత్వ శాఖ, ఐఓసీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని హామీ ఇచ్చారు.





# ఢిల్లీలో మళ్లీ 'ఓటు' మంటలు!

- జంతర్ మంతర్‌కు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న పోలీసులు
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు అదుపులోకి
- నేలపై పడుకుని ప్రియాంక నిరసన.. బస్సులపైకి ఎక్కి ఎంపీల నినాదాలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ విపక్షాల పట్టు
- 'నాపై 45 ఎఫ్ఐఆర్‌లు.. ఒక్కో కేసు ఒక్కో మెడల్' అంటూ రాహుల్ వ్యాఖ్యలు





**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి చేపట్టిన ఆందోళనతో దేశ రాజధాని ఢిల్లీ వరుసగా రెండోరోజూ ఉద్రిక్తంగా మారింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వైపు వెళ్తున్న ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు రోడ్డుపైనే నిరసనకు దిగారు. అనంతరం రాహుల్, ప్రియాంకతోపాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాహుల్‌ను రెండు రోజుల్లో మూడోసారి అదుపులోకి తీసుకున్నట్లు వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో జన్‌పథ్‌లోని సాగర్ రత్నలో జరిగిన విపక్ష ఎంపీల సమావేశం అనంతరం నేతలు బస్సుల్లో జంతర్ మంతర్‌కు బయలుదేరారు. అయితే జన్‌పథ్-అశోకా రోడ్ కూడలి వద్దే పోలీసులు బస్సులను నిలిపివేశారు. దీంతో ఎంపీలు బస్సుల నుంచి దిగి ఆందోళనకు దిగగా, కొందరు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.

### నేలపై పడుకుని ప్రియాంక నిరసన

పోలీసులు తమను ముందుకు వెళ్లనివ్వకపోవడంతో ప్రియాంక గాంధీ రోడ్డుపై కూర్చుని, అనంతరం నేలపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. ఆమెను అక్కడి నుంచి తరలించే క్రమంలో మహిళా పోలీసులతో పెనుగులాట చోటుచేసుకుంది. తనను బలవంతంగా ఈడ్చుకెళ్లారని, ఈ క్రమంలో గాయాలయ్యాయని ప్రియాంక ఆరోపించారు. జంతర్ మంతర్‌లో ఆందోళన చేపట్టేందుకు ముందస్తు అనుమతి అవసరమని ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు. అక్కడ నిరసన కార్యక్రమాలకు కనీసం పది రోజుల ముందుగా అనుమతి కోరాల్సి ఉంటుందని, జనసమీకరణపై కూడా పరిమితులు ఉన్నాయని పోలీసులు స్పష్టం చేశారు.

### 'ఒక్కో ఎఫ్ఐఆర్.. ఒక్కో మెడల్'

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తనపై నమోదవుతున్న కేసులపై తీవ్రంగా స్పందించారు. తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, అవి వందకు చేరినా వెనక్కి తగ్గబోనని చెప్పారు. "నాపై నమోదయ్యే ప్రతి ఎఫ్ఐఆర్ నా ఛాతీపై ఒక మెడల్‌తో సమానం" అంటూ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల సంఘం తీరుపై వారు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న విపక్షాల ఆరోపణలను ఎన్నికల సంఘం, బీజేపీ తిరస్కరిస్తున్నాయి. మంగళవారం కూడా రాహుల్, ప్రియాంక సహా విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆకాశవాణి భవన్ వద్ద సుదీర్ఘంగా బైఠాయించిన నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం మరోసారి ఆందోళనకు దిగడంతో ఢిల్లీలో రాజకీయ వేడి మరింత పెరిగింది.



# 'సర్'లో పేరు మిస్సయిందా? మళ్లీ ఓటరయ్యే ఛాన్స్!

**ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం ప్రత్యేక డ్రైవ్**

**'సర్' పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు**

**పాత-కొత్త జాబితాలను పోల్చి గల్లంతైన అర్హుల గుర్తింపు**




**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** ఓటర్ల జాబితాలో మీ పేరు ఉండేది.. 'సర్' తర్వాత కనిపించడం లేదా?.. అయితే మళ్లీ నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జాబితా నుంచి మిగిలిపోయి-న అర్హులైన ఓటర్లతోపాటు తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువతను నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న ఆదేశాలు జారీ చేసి, అక్టోబర్ 1న రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మరోసారి స్పష్టం చేసింది. 'సర్'కు ముందు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, సవరణ అనంతరం ప్రస్తుత జాబితాలో కనిపించని వారి వివరాలను గుర్తించనున్నారు. ఇందుకోసం బూత్ స్థాయి అధికారులు పాత, కొత్త ఓటర్ల జాబితాలను సరిపోల్చి పరిశీలిస్తారు. అవసరమైన చోట ఇంటింటికీ వెళ్లి వివరాలను ధ్రువీకరిస్తారు. అర్హులుగా తేలిన వారు తిరిగి ఓటర్లుగా నమోదు కావడానికి ఫారం-6 దరఖాస్తు సమర్పించేందుకు సహకరిస్తారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల సంఘం నిర్దిష్ట కార్యాచరణను రూపొందించింది. ఒక్కో బీఎల్ఓ వారానికి 20 నుంచి 25 మంది వరకు జాబితా నుంచి మిగిలిపోయిన ఓటర్లను పరిశీలించాలని, నెల రోజుల్లో ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించింది. కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్ల నుంచి కూడా ఫారం-6 దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఓటర్ల నమోదును సులభతరం చేసేందుకు బూత్ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. 'సర్' సమయంలో ఫారం-6తోపాటు అమల్లో ఉన్న అదనపు డిక్లరేషన్‌ను, 'సర్' పూర్తయిన రాష్ట్రాల్లో ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమానికి వర్తింపజేయరు. సాధారణంగా అమల్లో ఉన్న ఫారం-6 ద్వారానే అర్హులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయాయంటూ ప్రతిపక్ష పార్టీలు, పౌర సంఘాల నుంచి విమర్శలు, నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆదేశాలు సెప్టెంబర్ 29నే జారీ అయ్యాయి. అందువల్ల తాజాగా జరుగుతున్న నిరసనలకు ప్రతిస్పందనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్ధారించి చెప్పడం సరికాదు. ఎన్నికల సంఘం మాత్రం అర్హులైన ఏ ఓటరూ జాబితా నుంచి మిగిలిపోకుండా చూడటమే కార్యక్రమ లక్ష్యమని పేర్కొంది.

# ఢిల్లీలో కూలిన ఐదంతస్తుల భవనం.. ముగ్గురు మృతి!

**సీమాపురిలో ఒక్కసారిగా కుప్పకూలిన నివాస భవనం**

**మృతుల్లో చిన్నారి.. మరో ఎనిమిది మందికి గాయాలు**

**శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు అనుమానం..**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఐదంతస్తుల నివాస భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రమాదంలో చిన్నారి సహా ముగ్గురు మృతి చెందగా, ఎనిమిది మంది గాయపడ్డారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. సీమాపురిలోని చేపల మార్కెట్ వెనుక ప్రాంతంలో మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే నాలుగు అగ్నిమాపక వాహనాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానికులు సైతం శిథిలాలను తొలగిస్తూ బాధితులను బయటకు తీసేందుకు సహకరించారు. భవనం కూలిన ప్రభావంతో పక్కనే ఉన్న రెండు భవనాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకుని ఉండవచ్చన్న అనుమానంతో భారీ యంత్రాల సహాయంతో కాంక్రీట్ శ్లాబ్‌లు, శిథిలాలను తొలగిస్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంతో సీమాపురి పరిసరాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంబులెన్స్‌లు, సహాయక వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఘటనాస్థలి పరిసరాల్లో గుమిగూడవద్దని అధికారులు ప్రజలను కోరారు. భవనం కూలిపోవడానికి కచ్చితమైన కారణం ఏమిటన్నది ఇంకా అధికారికంగా నిర్ధారణ కాలేదు. సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ప్రమాద తీవ్రతపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం, 8 అక్టోబర్ 2026

## వారాహి అమ్మవారి దేవస్థానంలో 11 నుండి శ్రీదేవి నవరాత్రోత్సవాలు

**కరపత్రాలను ఆవిష్కరించిన శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి**



తెనాలి, అక్టోబర్07(స్పంద న్యూస్)కొల్లిపర మండలం కుంచవరం గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ వారాహి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుండి20 తేదీ వరకు దసరా పండుగ సందర్భంగా ద్వితీయ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా బుధవారం గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠం నందు పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) శ్రీదేవి నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు దేవస్థానంలో అమ్మవారు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తన్నీరు శ్రీనివాస బాబు,నాగమల్లిశ్వరి దేవిదంపతులు, ఎస్.వి.యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య, లోకనాథం,గోపు ప్రభావతి,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



తెనాలి, అక్టోబర్07(స్పంద న్యూస్),పట్టణం లోని 23 వ వార్డు రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్లు, చంద్రబాబు నాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు కలిసి పరిశీలించారు. రోడ్లపై చెత్త వేయకుండా చూడాలని, ప్రతి ఇంటి నుండి తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా సేకరించాలనీ సంబంధిత సిబ్బందికి సూచించారు. కాలువలలో వ్యర్థాలు వేయకుండా చూడాలని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డ్ లోని సచివాలయమును పరిశీలించి అక్కడ జరుగుతున్న పాప్కార్ట్ పనులపై పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని, ప్రతి వీధి శుభ్రంగా ఉండే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్ సానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేట మున్సిపాలిటీలో 48కి పెరిగిన వార్డులు

**ఉత్తర్వులు జారీ చేసిన సీడీఎంఏ**

నరసరావుపేట, అక్టోబర్ 07 (స్పంద న్యూస్): పల్నాడు జిల్లా నరసరావుపేట పురపాలక సంఘంలో వార్డుల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 38 వార్డులుగా ఉన్న పురపాలక సంఘాన్ని 48 వార్డులుగా పునర్విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ (సీడీఎంఏ) డాక్టర్ పి. సంపత్ కుమార్ ఉత్తర్వులు (=శీఎ.చీశీ.13032/2/2026/ఎ1-5) జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 మరియు పురపాలక నిబంధనల ప్రకారం ప్రభుత్వం కల్పించిన అధికారాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్‌లోని ఎన్నికైన సభ్యుల (వార్డుల) సంఖ్యను ఖరారు చేసే అధికారాన్ని ప్రభుత్వ జీవోల ద్వారా పురపాలక శాఖ డైరెక్టర్‌కు అప్పగించడంతో, ప్రస్తుతమున్న 38 వార్డులను 48 వార్డులకు పెంచుతూ అధికారిక ప్రకటన వెలువడింది. గౌరవ న్యాయస్థానాల్లోని ఆదేశాలకు లోబడి ఈ నిర్ణయం వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని నరసరావుపేట మున్సిపల్‌కమిషనర్‌ను ఆదేశించారు. సదరు ఉత్తర్వుల ప్రతులను పల్నాడు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి, గుంటూరు ప్రాంతీయ డైరెక్టర్, నరసరావుపేట ప్రత్యేక అధికారికి పంపించారు. వార్డుల సంఖ్య అదనంగా 10 పెరిగి 48కి చేరడంతో పట్టణంలో రాజకీయ సమీకరణాలు మారడంతో పాటు రాబోయే ఎన్నికల ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## బీసీలకు సామాజిక న్యాయమే టీడీపీ ఎన్డీఏ లక్ష్యం

**34 శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం: తాళ్ల వెంకటేష్ యాదవ్**



గుంటూరు అక్టోబర్ 7 స్పంద న్యూస్ : బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచి సామాజిక న్యాయం అందించడమే టీడీపీ-ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకటేష్ యాదవ్ అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయపరమైన అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ రాజకీయ విమర్శలు చేయడం మానుకుని రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కోరారు. బీసీలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే గత ఐదేళ్లలో కల్పించిన రాజకీయ ప్రాతినిధ్యంపై వైఎస్సార్‌సీపీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా నిర్ణయాత్మక భాగస్వాములుగా గుర్తించి, వారికి అధికారంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 34శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ న్యాయపోరాటం కొనసాగుతుందని తాళ్ల వెంకటేష్‌యాదవ్ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు పెన్సిళ్లు, స్కేళ్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన అమృత ట్రేడర్స్

యడ్లపాడు, అక్టోబర్ 8 (స్పంద న్యూస్ ).మండలంలోని సొలస గ్రామ ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలకు ఫ్యాన్లు, సౌండ్ బాక్సు,తదితర 12 వేల రూపాయల విలువైన సామాగ్రిని గుంటూరు కు చెందిన అమృత ట్రేడర్స్ యజమాని బైరెడ్డి శివారెడ్డి, శ్రీ సత్యనారాయణ చిల్లీస్ మర్చంట్స్ ప్రతినిధులు ఉప్పల శ్రీనివాసరెడ్డి, ముక్కాల శ్రీనివాసరెడ్డి, నాగం సాంబశివరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ నాసిర్‌కు అందజేశారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు పెన్సిళ్లు, స్కేళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పాఠశాలకు అవసరమైన సామగ్రిని అందజేసిన దాతలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. న్యూస్ ).మండలంలోని సొలస గ్రామ ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలకు ఫ్యాన్లు, సౌండ్ బాక్సు,తదితర 12 వేల రూపాయల విలువైన సామాగ్రిని గుంటూరు కు చెందిన అమృత ట్రేడర్స్ యజమాని బైరెడ్డి శివారెడ్డి, శ్రీ సత్యనారాయణ చిల్లీస్ మర్చంట్స్ ప్రతినిధులు ఉప్పల శ్రీనివాసరెడ్డి, ముక్కాల శ్రీనివాసరెడ్డి, నాగం సాంబశివరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ నాసిర్‌కు అందజేశారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు పెన్సిళ్లు,



స్కేళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పాఠశాలకు అవసరమైన సామగ్రిని అందజేసిన దాతలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌశిక్ హత్యకు తల్లి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**అవసరమైన నేపథ్యంలో సిబిఐ విచారణ జరిపించాలి**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు**

**మంద కృష్ణ మాదిగ డిమాండ్**

చీరాల అక్టోబర్ 7 ( స్పంద న్యూస్) సింగరాయకొండ ప్రైవేట్ స్కూల్లో కౌశిక్ అనే మైనార్టీ విద్యార్థిని హత్య చేసి తద్వారా తల్లి మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని కృష్ణ మాదిగ మాట్లాడారు. విద్యార్థి కౌశిక్ ది ముమ్మాటికి హత్య అని తల్లిదండ్రులు ముందుగా గ్రహించిన నేపథ్యంలో విద్యార్థి హత్యకు కారణమైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన నేపథ్యంలో సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. గంట ముందు తల్లితో బిర్యాని వండుకు రమ్మని మాట్లాడిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు స్కూల్ యాజమాన్యం చెప్పడాన్ని తల్లిదండ్రులు ఎంత మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. విద్యార్థిని హత్య చేసి బాత్రూంలో ఆత్మహత్య చేసుకున్నట్లు సృష్టించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తమ కొడుకుని స్కూలు యాజమాన్యమే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని విద్యార్థి తల్లి మౌలాలి పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తమ కుమారుని హత్య కేసులో న్యాయం చేయాలని తల్లిదండ్రులు స్థానిక పోలీస్ అధికారులు నుండి పై స్థాయి అధికారుల వరకు మరియు పాలకవర్గాల నుండి ప్రతిపక్ష నాయకుల వరకు వెళ్లి న్యాయం చేయమని అడిగినా ఎవరు పట్టించుకోకపోవడంతో తమ కొడుకు మృతి చెందిన స్కూల్లోనే




మౌలాలి న్యాయపోరాటానికి దిగిన సంగతిని కృష్ణ మాదిగ గుర్తు చేశారు. న్యాయ పోరాటానికి దిగిన విద్యార్థి తల్లికి స్కూల్ యాజమాన్యం, స్థానిక పోలీస్ అధికారులు చేస్తున్న సూటి పోటి మాటలు తట్టుకోలేక చివరకు తల్లి మౌలాలి కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. మైనార్టీ విద్యార్థి కౌశిక్ హత్యకు, తల్లి మౌలాలి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించే వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మైన మనము ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్కూల్ యాజమాన్యానికి ఒక ఎంపీ ఇద్దరు ఎమ్మెల్యేలు మద్దతు ఉన్నట్లు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్నత వర్గాలైన కమ్మ, కాపు,రెడ్డి వర్గాలకు అన్యాయం జరిగితే క్షణంలో స్పందించే పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఏకం కావాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థి కౌశిక్ కుటుంబానికి న్యాయం జరగాలంటే బలహీన వర్గాలు అంతా ఐక్యంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించక తప్పదన్నారు. ఈనెల 12వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ముట్టడి కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లాలోనిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు జన సమీకరణ చేసి తమ సత్తా ఏమిటో నిరూపించాలని కోరారు. ఈనాటి రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక దళిత సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం




**అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా గట్టి నిఘా:జిల్లా ఎస్పీ జగదీశ్**

నరసరావుపేట, అక్టోబర్ 07 (స్పంద న్యూస్):త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జగదీశ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్ సీఈవో, డీపీవో, ఆర్డీవోలు, డీఎస్పీలతో ఆమె ఎన్నికల సన్నద్ధతపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పురపాలక ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం పటిష్టమైన స్ట్రాంగ్ రూములను ఎంపిక చేయాలని, వీటికి డబుల్ లాక్ విధానంతో పాటు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల కోసం విశాలమైన హాళ్లను గుర్తించి తాగునీరు, విద్యుత్ తదితర కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికల సామగ్రి రవాణా కు సమగ్ర ప్రణాళిక రూపొందించి,రూట్లు, సెక్టార్లు,జోన్ల వారీగా వాహనాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు పోలీసు బందోబస్తు మధ్యనే తరలించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందితో పాటు ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్‌లు, ఆర్‌వోలు, జోనల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా విడతలవారీగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల వివరాలను ఎప్పటికప్పుడు ఎస్ఈసీ-ఈఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

**అవాంఛనీయ ఘటనలకు తావులేదు:ఎస్పీ జగదీశ్**

ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సంజన, జడ్పీ సీఈవో, డీపీవో, ఆర్డీవోలు, డీఎస్పీలు, డీఎల్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలి

**పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్**

నరసరావుపేట, అక్టోబర్ 07 (స్పంద న్యూస్): వివిధ పోలీస్ శిక్షణా కేంద్రాల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఉమ్మడి గుంటూరు రూరల్ జిల్లాకు కేటాయించబడిన 196 మంది పురుష కానిస్టేబుల్స్ బుధవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్స్‌తో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి సమావేశమై పలు సూచనలు, దిశానిర్దేశాలు చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్లలో నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ చట్టపరమైన నిబంధనలను



కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని, సీనియర్ అధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ వృత్తి నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ, అడ్మిన్ ఆర్ఐ ఎస్. కృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపీనాథ్, నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతు, గురజాల డీఎస్పీ మహేశ్వరరావు, సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాగళమే స్పంద జాతీయ తెలుగు దినపత్రిక


# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు అవసరం

## : నల్లపాటి రామచంద్రప్రసాద్

### ఏపీడబ్ల్యూజేఎఫ్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలకు నల్లపాటికి ఆహ్వానం



నరసరావుపేట, అక్టోబర్ 07 (స్పంద న్యూస్): ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీన నరసరావుపేటలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలకు హాజరు కావాల్సిందిగా యూనియన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎన్. ప్రసాదరావు ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారుమంచి వెంకట నరసయ్య, షేక్ షాజహాన్ బాషా తదితరులు నల్లపాటి రామచంద్రప్రసాద్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నల్లపాటి రామచంద్రప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రత, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ దశాబ్దాలుగా చేస్తున్న ఉద్యమాలు, పోరాటాలు అభినందనీయమన్నారు. ప్రజలకు వార్తలు అందించే క్రమంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు అందరూ ఐక్యంగా సాగాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు మెరుగైన సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, వృత్తిపరమైన రక్షణ, గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. త్వరలో జరగనున్న పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలు విజయవంతం కావాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ సభలు దిక్సూచిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నరసరావుపేట నియోజకవర్గ కమిటీ సభ్యులు దరువూరి బాబు, నందిగం సుధీర్, ఎన్. సుంకిరెడ్డి, జిలానీ, ఎం. మల్లిఖార్జునరావు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి విద్యార్థుల రవాణా

### స్పందన న్యూస్ వార్తకు స్పందించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

### ఆటో యజమానికి రూ. 3,110 జరిమానా

### నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేస్తామని ఎంవీఐ హెచ్చరిక





చిలకలూరిపేట అక్టోబర్ 7 స్పంద న్యూస్‌పట్టణంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆటోల్లో పరిమితికి మించి తరలిస్తున్న వైనంపై అధికారులు చర్యలు చేపట్టారు. “ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థుల రవాణా.. అధికారుల పర్యవేక్షణ శూన్యం” అనే శీర్షికతో ప్రజాగళమే స్పంద పత్రిక లో కథనం ప్రచురితమైనది. ఈ కథనానికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ ) ఎన్. గోపాల్ తక్షణమే స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలిస్తున్న ఏపీ 07వై 8079 నంబర్ గల ఆటోను గుర్తించి, దాని యజమానికి రూ. 3,110 అపరాధ రుసుము (ఫైన్) విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎంవీఐ గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా ఆటోలు, జీపుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుని ప్రమాదకరంగా ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కూడా విద్యార్థుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# సేవ సేతు అభియాన్ ద్వారా సబ్సిడీతో సోలార్ పొందండి



పెద్దకూరపాడు. అక్టోబర్ 7 (స్పంద) సేవ సేతు అభియాన్ పీఎం సూర్య గురించి ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా సబ్సిడీతో సోలార్ అవకాశం కల్పించేందుకు పెదకూరపాడులో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వివిధ బ్రాంచ్ మేనేజర్లు సిబ్బంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు సోలార్ రూఫ్ ఏర్పాటు చేసుకోవాలని ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణ కోరారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సేవా సేతు అభియాన్ ప్రదర్శనను తిలకించారు. నివాస గృహాలలో మొదటి రెండు కిలో వాట్స్ వరకు 30 వేల సబ్సిడీ ఉంటుందని ఆయన తెలిపారు. మూడు కిలోమీటర్స్ కంటే ఎక్కువ వాడకం ఉన్న వారికి అదనపు సబ్సిడీ లేదన్నారు. సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం అయిదు సంవత్సరాల పాటు నిర్వహణ అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లులపై కరణీయమైన ఆదా మిగులు విద్యుత్ అమ్మకాల ద్వారా ఆదాయం వస్తుందని రెండు నుంచి ఐదు సంవత్సరాలలో మీరు పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ రూట్ టాప్ సిస్టం ని ప్రోత్సహించడానికి బ్యాంకర్లు ముందుకు వచ్చి సబ్సిడీ ద్వారా అందిస్తున్నారు. పెదకూరపాడు 75 తాళ్లూరు పరిసర గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో ఉచితంగా సోలార్ ఏర్పాటు చేశారని అన్నారు. అవసరమైన వారు ఈ ప్రత్యేక శిబిరంలో ఆన్లైన్ దరఖాస్తు పూరించాలన్నారు

# అంగన్వాడి కేంద్రాలలో మహోత్సవాలు





పెదనందిపాడు అక్టోబర్ 7 (స్పంద న్యూస్) పెదనందిపాడు మండలం పమిడివారిపాలెం, వరగాని బొడ్రాయి , రావిపాడు మెయిన్, అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు మరియు అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమంలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. పమిడివారిపాలెం మెయిన్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసోత్సవాలు కార్యక్రమం హలో భాగంగా హాజరైన తల్లులు కి రోజూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యే 3 నుండి6 సంవత్సరాల పిల్లల మెనూ గురించి , ప్రతి తల్లి వారి కుటుంబ సభ్యులకు అందించే ఆహారంలో ఆకుకూరలు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు లను భోజనం లో ఉండేలా చూసుకోవాలని,చిరుధాన్యాలు తినటం వలన రక్తహీనత బారిన పడకుండా ఉండేలా చేస్తాయి అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎండి జరీనా తెలియచేశారు, అంగన్వాడీ కేంద్రం లో అందించే న్యూట్రీషన్లు కిట్ ను ప్రతి గర్భిణీ మరియు బాలింత లు తప్పకుండా తినాలని గట్టిగా చెప్పారు.

బాల్యవివాహాలు చేయడం వలన తల్లి బిడ్డ ఇద్దరు అనారోగ్యపాలు అవుతారు అని అందువల్ల సరియైన వయస్సు వచ్చే వరకు పెళ్లి చేయకూడదు అని తెలియచేశారు, అనంతరం అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమశీ లో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో పిల్లల కు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి చిన్నారులకు ఆట పాట లతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించటం లోప్రముఖ పాత్ర కలిగినటువంటి అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు ఆశా కార్యకర్తలు ప్రతి అంగన్వాడీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే తల్లులు ను. ఆశా కార్యకర్తల కు సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఎంపీపీస్కూల్ ఉపాధ్యాయిని నిర్మల , అంగన్వాడీ కార్యకర్తలు పి శివ కుమారి, వై బేబీ, బాలాజీ , అనిత విజయ కుమారి, పలువురు తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పశువుల మేతకై ఫెర్నియర్ గడ్డి కొరకు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరణ.



కారంపూడి, అక్టోబర్ 7, ( పల్నాడు జిల్లా) స్పంద న్యూస్: రాష్ట్రంలో ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షాభావం వల్ల పశువులకు కూడా కనీసం మేతకు గడ్డి లేక ఇబ్బందులు పడుతున్న పసు రైతాంగానికి పెరినియల్ అనగా గణుపు గడ్డి కొరకు రైతుల వద్ద నుండి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తుందని కారంపూడి మండల ఏపీవో కట్ట నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ గనుపు గడ్డి పెంపక అంచన వ్యయం ఒక ఎకరానికి రెండు సంవత్సరాలకు గాను 69,781 రూపాయలు అవుతుందని,దీనికి గాను మొదటి సంవత్సరం 43,573 రూపాయలు అవుతుందని, దానిని ఏ విధంగా ఇస్తారనేది వివరంగా తెలియజేశారు. భూమి దున్నటానికి6వేల 66 రూపాయలు 32 పైసలు, బోదెలు మరియు కాలువలు ఏర్పాటు నిమిత్తం గాను 3 వేల 71 రూపాయల 12 పైసలు, గనుపు అంటు మొక్కలు పదివేలకు గాను పదివేల రూపాయలు, మొక్కలు నాటటానికి 8 రోజులకు కూలి గా 2,456 రూపాయలు, నీరు పెట్టి చేను తడిపిన కూలీలకు 12 రోజులకు 3,684 రూపాయలు, కలుపుతీయుటకు ఎనిమిది రోజులకు 2,456 రూపాయలు, ఎనిమిది రోజులు ఎరువు వేయుటకుగాను 2,456 రూపాయలు, ఎం పీ కే కాంప్లెక్స్ ఎరువు 100 కేజీలు1,030 రూపాయలు, యూరియా ఆరు బస్తాలకు2,656 రూపాయలు, గడ్డి కోత నాలుగుసార్లు 40 రోజులకు గాను 12,280 రూపాయలు, వర్క్ వైజ్ ఫైల్ 100 రూపాయలు,

ద్వితీయ సంవత్సరం నిర్వహణ ఖర్చులకు

నీరు పెట్టిన కూలీలకు 12 రోజులకు 3,684 రూపాయలు, ఎరువు వేయుటకు 12 రోజులకు కూలీలు 3,684 రూపాయలు, గడ్డి కోత ఆరుసార్లు 60 రోజులకు గాను 18,420 రూపాయలు, ఇతర ఖర్చులు 1500 రూపాయలు, ఈ కూలీలు లెక్కలు అన్నీ కూడా అన్ స్కిల్డ్ కూలీల వేతనాల ప్రకారం రోజుకు 312 రూపాయలు చొప్పున 2026 - 2027 ఆర్థిక సంవత్సరాల లో లెక్కింపబడిన విధంగా ఇవ్వటం అవుతుందని, పశువుల రైతులు తమ అర్జీలను పశువైద్యశాలలో పశువుల డాక్టర్ కు ఇవ్వవలసినదిగా ఏపీవో కట్టా నాగేశ్వరరావు తెలియజేశారు.

## కూటమి ఆధ్వర్యంలో సేవా జ్యోతి ర్యాలీ



పెదకూరపాడు అక్టోబర్ 7 (స్పంద) పెదకూరపాడు.. మండల కేంద్రంలో కూటమినేతలు ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా కచేరి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నెలరోజుల పాటు సేవా జ్యోతి కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బిజెపి నేతలు జనసేన నేతలు టిడిపి నేతలు కచేరి సెంటర్లో కాగడ ప్రదర్శన చేసి నరేంద్ర మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతులుగాయించి అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ తిరుగులేని నాయకుడుగా మోడీ కూటమి డబల్ ఇంజిన్ సర్కారు ముందుకు సాగుతుందని వారన్నారు. మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, పెదకూరపాడు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సరకుడు రామారావు, ఐదు మండలాల టిడిపి జనసేన బిజెపి అధ్యక్షులు కార్యకర్తలు, నూర్జహాన్ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి గా కొప్పుల



దాచేపల్లి, అక్టోబరు 7(స్పంద న్యూస్ ). వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం కు చెందిన కొప్పుల రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి నియమాక ఉత్తర్వులు జారీచేసినట్లు బుధవారం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. సుమారు 40 ఏళ్ళు గా గురజాల నియోజకవర్గ రాజకీయాల్లో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్న దాచేపల్లి మున్సిపల్ ఛైర్మన్ కొప్పుల సాంబయ్య కుమారుడైన కొప్పుల రవికుమార్ ఇటీవలి కాలంలో నియోజకవర్గం లో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. నియోజకవర్గ సమన్వయ కర్త కాసు మహేష్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం లో తన వంతు కృషి చేస్తున్నారు. పార్టీ పదవి రావడానికి సహకరించిన కాసు మహేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు నియోజకవర్గ నాయకులు రవికుమార్ కు అభినందనలు తెలిపారు. రవికుమార్ కు పదవి రావడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## పేరలి - తుమ్మలపల్లి నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.

కర్లపాలెం అక్టోబర్ 7 స్పంద న్యూస్. కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో రూ. 2 కోట్ల నిధులతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పేరలి నుండి తుమ్మలపల్లి నూతన రహదారి నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.



ప్రజాగళమే
స్పంద
జాతీయ తెలుగు దినపత్రిక





# హర్మన్‌ప్రీత్ సేవలు మరువలేం

## స్మృతి మంధాన భావోద్వేగ పోస్టు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** భారత మహిళా క్రికెట్ జట్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జింబాబ్వే సిరీస్‌కు ముందు జట్టు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీకి రాజీనామా చేశారు. ఆమె స్థానంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధానను కొత్త కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. గువాహటిలో జరిగిన బీసీసీఐ సమీక్ష సమావేశం తర్వాత హర్మన్‌ప్రీత్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్మృతి మంధాన మాజీ కెప్టెన్ గురించి సోషల్ మీడియా వేదికగా భావోద్వేగపూరితమైన పోస్టు చేశారు. తమ దశాబ్ద కాలపు నాయకత్వంలో హర్మన్‌ప్రీత్ దేశానికి అద్భుత విజయాలను అందించారని మంధాన కొనియాడారు. నవంబర్ 2025లో తొలి వన్డే ప్రపంచ కప్‌తో పాటు 2023, 2026 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిపెట్టడంలో ఆమె పాత్ర గొప్పదని ప్రశంసించారు. ఆట పట్ల ఉన్న మళ్లీ కేవలం ప్రేమ, అభిరుచితోనే ఆడాలని భావిస్తున్నట్లు హర్మన్‌ప్రీత్ తెలిపారు. కెప్టెన్‌గా తప్పుకున్నప్పటికీ, ఆమె జింబాబ్వే సిరీస్‌కు ఎంపికైన జట్టులో కొనసాగనున్నారు. మరోవైపు, గాయంతో జట్టుకు దూరంగా ఉన్న జెమిమా రోడ్రిగ్స్ కూడా హర్మన్‌ప్రీత్ సేవలలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల చివర్లో జింబాబ్వేతో జరిగే దేశీయ టీ20, వన్డే సిరీస్‌ల ద్వారా స్మృతి మంధాన పూర్తి స్థాయి కెప్టెన్‌గా తన బాధ్యతలను ప్రారంభించనున్నారు.

# తన్మయ్ స్పిన్ సునామీ

## యూత్ టెస్టులో ప్రపంచ రికార్డు నెలకొల్పిన తన్మయ్ బలోడా

**అహ్మదాబాద్, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** ఆఖరి నిమిషంలో జట్టులో చోటు.. అవకాశం వచ్చిందని బరిలోకి దిగాడు.. స్పిన్‌తో ఆసీస్‌ను చుట్టేశాడు.. ఏకంగా 19 ఏళ్ల ప్రపంచ రికార్డునే తిరగరాశాడు! భారత అండర్-19 యువ స్పిన్నర్ తన్మయ్ బలోడా అద్భుత ప్రదర్శనతో యూత్ టెస్టు క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో యూత్ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 73 పరుగులిచ్చి 14 వికెట్లు పడగొట్టి యూత్ టెస్టు చరిత్రలో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. రోహిత్ యాదవ్ స్థానంలో ఆఖరి నిమిషంలో జట్టులోకి వచ్చిన తన్మయ్.. వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో మరింత చెలరేగి ఎనిమిది వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో మ్యాచ్ మొత్తంలో 14 వికెట్లు సాధించి ఆస్ట్రేలియా బ్యాటింగ్ వెన్నువిరిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ పేరిట ఉండేది. 2007లో భారత అండర్-19 జట్టుతో జరిగిన యూత్ టెస్టులో సౌథీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 92 పరుగులిచ్చి 12 వికెట్లు పడగొట్టాడు. తాజాగా తన్మయ్ 73 పరుగులకే 14 వికెట్లు పడగొట్టి ఆ 19 ఏళ్ల రికార్డును అధిగమించాడు. తన్మయ్ స్పిన్ ధాటికి ఆస్ట్రేలియా బ్యాటర్లు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ తడబడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో 174 పరుగులకు ఆలౌటైన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 151 పరుగులకే పరిమితమైంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 315 పరుగులు చేయడంతో విజయానికి కేవలం 11 పరుగుల లక్ష్యం మాత్రమే మిగిలింది. స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత ఓపెనర్లు తొలి ఓవర్‌లోనే రెండు బౌండరీలు బాది విజయాన్ని ఖాయం చేశారు. దీంతో భారత్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంతోపాటు రెండు మ్యాచ్‌ల యూత్ టెస్టు సిరీస్‌ను 2--0తో క్లీన్‌స్వీప్ చేసింది.



# మ్యాచ్ వేళ.. స్టేడియానికి బాంబు బెదిరింపు!

- అహ్మదాబాద్‌లో కలకలం.. స్టేడియంతోపాటు పది పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్
- స్టేడియంలోనే భారత్-ఆస్ట్రేలియా అండర్-19 జట్లు.. అప్రమత్తమైన అధికారులు
- పాఠశాలల నుంచి విద్యార్థులను ఇళ్లకు పంపించిన యాజమాన్యాలు
- బాంబు నిర్వీర్య బృందాలతో విస్తృత తనిఖీలు.. రంగంలోకి సైబర్ క్రైమ్ పోలీసులు
- దిల్‌జీత్ దోసాంజ్ సంగీత విభావరిని ప్రస్తావిస్తూ బెదిరింపులు



**అహ్మదాబాద్, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** భారత్-ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మ్యాచ్ జరుగుతున్న వేళ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. స్టేడియంతోపాటు నగరంలోని పది ప్రముఖ పాఠశాలలను పేల్చేస్తామంటూ ఈమెయిల్ సందేశాలు రావడంతో పోలీసులు, భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా పాఠశాలల్లోని విద్యార్థులను ఇళ్లకు పంపించగా.. బాంబు నిర్వీర్య బృందాలు రంగంలోకి దిగి విస్తృత తనిఖీలు చేపట్టాయి. ముఖ్యంగా పశ్చిమ అహ్మదాబాద్‌లోని పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సమాచారం అందుకున్న వెంటనే ఆయా పాఠశాలల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వారిని వేగంగా ఇళ్లకు పంపించారు. బెదిరింపులు వచ్చిన సమయంలో నరేంద్ర మోదీ స్టేడియం ప్రాంగణంలో భారత అండర్-19, ఆస్ట్రేలియా అండర్-19 జట్లు ఉండటంతో ఆందోళన మరింత పెరిగింది. ఉదయం 11.15 గంటలకే యూత్ టెస్ట్ మ్యాచ్ ముగియగా, మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత క్రీడాకారులు క్షేమంగా తమ బసకు బయలుదేరి వెళ్లారు. నవంబర్ 21న ఇదే స్టేడియంలో జరగనున్న ప్రముఖ గాయకుడు దిల్‌జీత్ దోసాంజ్ సంగీత విభావరిని కూడా బెదిరింపు ఈమెయిల్స్‌లో ప్రస్తావించినట్లు సమాచారం. ఆ కార్యక్రమానికి హాజరయ్యే వారికి రక్షణ ఉండదంటూ హెచ్చరికలు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బెదిరింపుల సమాచారం అందుకున్న గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్ పటేల్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులతోపాటు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాంబు నిర్వీర్య బృందాలు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు స్టేడియం సహా బెదిరింపులు వచ్చిన ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు బెదిరింపు ఈమెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి?.. వాటిని పంపింది ఎవరు?.. దీని వెనుక ఉద్దేశమేంటి? అనే కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో శ్రేయాస్ అయ్యర్ ధమాకా

## టాప్-10లో నలుగురు భారత బ్యాటర్లు!



**దుబాయ్, అక్టోబర్ 07 (స్పంద న్యూస్):** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన పురుషుల టీ20, వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు అత్యుత్తమ స్థానాల్లో నిలిచి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. లక్నో వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో కేవలం 43 బంతుల్లోనే 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు సాధించిన భారత టీ20 కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ సుదీర్ఘ లీప్ తీసుకున్నారు. ఈ విధ్వంసక సెంచరీతో ఏకంగా 18 స్థానాలు ఎగబాకిన అయ్యర్, తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా 7వ ర్యాంక్‌కు చేరుకున్నారు. ప్రస్తుతం టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఓపెనర్ ఇషాన్ కిషన్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, అభిషేక్ శర్మ రెండో స్థానాన్ని, తిలక్ వర్మ 10వ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అయ్యర్ 7వ స్థానానికి రావడంతో ఐసీసీ టాప్-10 టీ20 బ్యాటర్లలో ఏకంగా నలుగురు భారతీయులే ఆక్రమించడం విశేషం. మరోవైపు, ఏషియన్ గేమ్స్ 2026లో రాణించిన 15 ఏళ్ల యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 8 స్థానాలు మెరుగుపరుచుకుని 46వ ర్యాంక్‌కు చేరగా, పాకిస్థాన్‌కు చెందిన హసన్ నవాజ్ 62 స్థానాలు ఎగబాకి 48వ స్థానంలో నిలిచారు. టీ20 బౌలింగ్ విభాగంలో ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మళ్లీ నంబర్-1 స్థానాన్ని కైవసం చేసుకోగా, భారత లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అక్షర్ పటేల్ 16 స్థానాలు ఎగబాకి 7వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. ఇక వన్డే ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. గువాహటిలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులు చేసి కెరీర్‌లో రెండో డబుల్ సెంచరీ సాధించిన గిల్, తన కెరీర్ బెస్ట్ 841 రేటింగ్ పాయింట్లను సమం చేసుకున్నాడు. ఈ సిరీస్‌లో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మూడో స్థానానికి పడిపోగా, మూడో వన్డేలో శతకం బాదిన కేఎల్ రాహుల్ 7 స్థానాలు ఎగబాకి తిరిగి టాప్-10లోకి అడుగుపెట్టాడు. వెస్టిండీస్‌తో జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో గెలుచుకుంది.

# నిర్లక్ష్యానికి మూల్యం..

## పరిమితికి మించి విద్యార్థుల రవాణాపై ఎంవీఐ కొరడా

### ఏపీ 07 వై 8079 ఆటోను గుర్తించి రూ.3,110 జరిమానా

### 'స్పంద' కథనానికి కదిలిన అధికారులు!

**చిలకలూరిపేట, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి ఆటోల్లో పరిమితికి మించి తరలిస్తున్న వైనంపై 'స్పంద' ప్రచురించిన కథనానికి రవాణాశాఖ అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలిస్తున్న ఆటోను గుర్తించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.గోపాల్.. వాహన యజమానికి రూ.3,110 జరిమానా విధించి వసూలు చేశారు. 'ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థుల రవాణా.. అధికారుల పర్యవేక్షణ శూన్యం' శీర్షికతో 'ప్రజాగళమే స్పంద' పత్రికలో కథనం ప్రచురితమైంది. విద్యార్థులను సామర్థ్యానికి మించి ఆటోల్లో ఎక్కించుకుని ప్రమాదకరంగా తీసుకెళ్తున్న పరిస్థితిని కథనంలో వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై ఎంవీఐ గోపాల్ తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలిస్తున్న ఏపీ 07 వై 8079 నంబరు ఆటోను అధికారులు గుర్తించారు. సంబంధిత ఆటో యజమానికి రూ.3,110 అపరాధ రుసుము విధించి వసూలు చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎంవీఐ గోపాల్ స్పష్టం చేశారు. ఇకపై ఆటోలు, జీపులు తదితర వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుని ప్రమాదకరంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు అవసరమైతే సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణంపై తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని గోపాల్ సూచించారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించే వాహనాలను ప్రోత్సహించవద్దని కోరారు.







స్పంద

చిలకలూరిపేటలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

-ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థుల రవాణా..

అధికారుల పర్యవేక్షణ శూన్యం

ప్రజాగళమే స్పందన
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం, 8 అక్టోబర్ 2026



## నా డ్రెస్‌పై ప్రైమ్‌టైమ్ డిబేటా

# నమ్మలేకపోయా!

### రక్షాబంధన్ యాడ్ వివాదంపై కృతి సనన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబై, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** "నా దుస్తుల గురించి ఏకంగా ఆరుగురు వ్యక్తులు కూర్చొని చర్చించడం చూసి షాకయ్యా. అసలు అది జరుగుతోందంటేనే నమ్మలేకపోయా" అంటూ బాలీవుడ్ నటి కృతి సనన్ గతంలో తన రక్షాబంధన్ ప్రకటన చుట్టూ తలెత్తిన వివాదాన్ని గుర్తుచేసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో మొదలైన విమర్శలు చివరకు టీవీ చానళ్లలో ప్రైమ్‌టైమ్ చర్చల వరకు వెళ్లడం తనను తీవ్రంగా ఆశ్చర్యపరిచిందని చెప్పారు.కరీనా కపూర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'వాట్ విమెన్ వాంట్' ఆరో సీజన్‌లో పాల్గొన్న కృతి.. తనపై గతంలో వచ్చిన విమర్శల గురించి మాట్లాడారు. రక్షాబంధన్‌కు సంబంధించిన ఓ ప్రకటనలో తాను ధరించిన దుస్తులపై సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయని, వివాదం ముదరడంతో చివరకు సంబంధిత సంస్థ ఆ ప్రకటనను తొలగించిందని గుర్తుచేశారు. "నా డ్రెస్ అంత పెద్ద వివాదానికి కారణమవుతుందని అస్సలు అనుకోలేదు. సామాజిక మాధ్యమాల్లో విమర్శలు రావడం ఒక ఎత్తయితే.. టీవీలో ఆరుగురు సభ్యులతో ప్యానెల్ ఏర్పాటు చేసి నా దుస్తులపై చర్చించడం మరో ఎత్తు. అది చూసి నిజంగానే షాకయ్యా" అని కృతి వ్యాఖ్యానించారు. మహిళలు ఏం ధరించాలి? ఎలా కనిపించాలి? ఎలా ప్రవర్తించాలి? అనే విషయాల్లో ఇతరులు నిరంతరం తీర్పులు ఇవ్వడం మానుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మహిళలు ప్రధానంగా కోరుకునేది ఏమిటన్న ప్రశ్నకు స్పందిస్తూ.. "ఇతరులను అనవసరంగా జడ్జ్ చేయడం ఆపేయండి. ఎవరి పని వారు చూసుకుంటే చాలు" అని పేర్కొన్నారు. మహిళల వస్త్రధారణకు హద్దులు నిర్ణయించడం, వారి వ్యక్తిగత ఎంపికలపై ఇతరులు తీర్పులు ఇవ్వడం వంటి ధోరణులు మారాల్సిన అవసరం ఉందన్న కృతి వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# నన్ను సరిగ్గా అంచనా వేయక..

### తక్కువ సినిమాలు చేయడానికి కారణం చెప్పిన శ్రీనిధి శెట్టి

**హైదరాబాద్, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** 'కేజీఎఫ్'తో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నా.. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేకపోవడానికి కారణమేంటో నటి శ్రీనిధి శెట్టి వెల్లడించారు. తాను కావాలనే సినిమాల సంఖ్య తగ్గించుకోవడం లేదని, మంచి అవకాశాలు వస్తే ఏడాదికి నాలుగైదు చిత్రాల్లో నటించేందుకు కూడా సిద్ధమేనని స్పష్టం చేశారు. తన టైమింగ్ కలిసి రాకపోవడం లేదా మేకర్స్ తన సామర్థ్యాన్ని సరిగ్గా అంచనా వేయకపోవడం వల్ల అనుకున్నన్ని అవకాశాలు రాలేదేమోనని అభిప్రాయపడ్డారు. వెంకటేష్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం'లో ప్రస్తుతం శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, సినిమాల ఎంపిక గురించి ఆమె ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "గత కొన్నేళ్లుగా నేను చాలా తక్కువ సినిమాలు చేస్తున్నానని అందరూ నన్ను సెలక్టివ్ అనుకుంటున్నారు. నిజానికి కెమెరా ముందు నటించడమంటే నాకు చాలా ఇష్టం. మంచి అవకాశాలు వస్తే ఏడాదికి నాలుగు, ఐదు సినిమాలు చేయడానికి కూడా సిద్ధమే. అయితే మంచి కథతోపాటు ఆసక్తికరమైన టీమ్ కుదరాలి" అని శ్రీనిధి చెప్పారు. కొన్నిసార్లు తనకు సరైన సమయంలో సరైన అవకాశాలు రాలేదేమోనని అనిపిస్తుందని తెలిపారు. "నా టైమింగ్ బాగోలేకపోవడం కావచ్చు.. లేదా మేకర్స్ నన్ను సరిగ్గా అంచనా వేయలేకపోవడం కావచ్చు. అందుకే అనుకున్నన్ని అవకాశాలు రాలేదేమో. ఒక్కోసారి నేను మంచి నటిని కాదేమో.. అందుకే అవకాశాలు ఇవ్వడం లేదేమో అనే ఆలోచన కూడా వస్తుంది" అని పేర్కొన్నారు. తన గురించి తాను ఎప్పుడూ అతిగా ఊహించుకోనని, వాస్తవానికి దగ్గరగా ఉండేందుకే ప్రయత్నిస్తానన్నారు. కొత్త దర్శకుడైనా, అగ్ర దర్శకుడైనా తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతతో ఉంటానని చెప్పారు. సినిమాపై ఉన్న అభిరుచితోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వెంకటేష్-త్రివిక్రమ్ కలయికలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' గురించి శ్రీనిధి ప్రత్యేకంగా స్పందించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రంలో తనకు అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదని, ఈ ప్రాజెక్టులో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.





# మాధురి రాథోడ్ మళ్లీ జోరు..

### కొత్త ఫోక్ సాంగ్‌తో కమ్‌బ్యాక్



**హైదరాబాద్, అక్టోబరు 7 (స్పంద న్యూస్):** 'నిమ్మ తోట వనములో', 'సీటీ చీర', 'బాసింగ బలాలే' వంటి జానపద పాటలతో తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తెచ్చుకున్న మాధురి రాథోడ్ మరోసారి వార్తల్లో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన ఆమె మోడల్‌గా, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తగా, ముఖ్యంగా జానపద నృత్యకారిణిగా మంచి పేరు సంపాదించుకుంది. తాజాగా 'బిందెలు బిందెలు బావయ్యో' అనే కొత్త జానపద పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'బిందెలు బిందెలు బావయ్యో' పాటకు సంబంధించిన ప్రచార దృశ్యాలను తాజాగా విడుదల చేశారు. ఎప్పటిలాగే మాధురి రాథోడ్ తనదైన మాస్ ఎనర్జీతో స్టెప్పులు వేసి ఆకట్టుకుంది. పాట విడుదలైన కొద్ది గంటల్లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. యూట్యూబ్‌తో పాటు ఇతర వేదికల్లోనూ ఈ పాటకు మంచి స్పందన లభిస్తోంది. త్వరలోనే పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇటీవల మాధురి రాథోడ్, ఆమెతో కలిసి పనిచేసిన నృత్యకారుడు ఈశ్వర్ సాయి వ్యక్తిగత వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. ఈ ఘటనల నేపథ్యంలో ఇద్దరి కెరీర్ దెబ్బతింటుందని పలువురు భావించారు. అయితే ఈశ్వర్ సాయి కూడా ఇటీవల తన కొత్త పాటకు సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించి, వృత్తిపరంగా మళ్లీ బిజీ అవుతాననే ధీమా వ్యక్తం చేశాడు. తాజాగా మాధురి కూడా కొత్త పాటతో ప్రేక్షకుల ముందుకు రావడంతో ఇద్దరూ తమ కళారంగ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈశ్వర్ సాయి, మాధురి రాథోడ్ జోడీకి జానపద పాటల్లో మంచి క్రేజ్ ఉంది. వీరిద్దరూ కలిసి నటించిన 'రాతిరి రాతిరి రాతిరిలో', 'సీటీ చీర', 'సన్న సన్న బియ్యమే', 'ప్రమీల ప్రమీల', 'కళ్లకు కాటుక దిద్దినారో', 'అది అబ్బబ్బాగా పోరి', 'లాయి లాయి లబ్బరు బొమ్మ', 'బాసింగా బలాలే' వంటి పాటలు యూట్యూబ్‌లో భారీగా వీక్షణలు సాధించాయి. దీంతో కొత్తగా వచ్చిన 'బిందెలు బిందెలు బావయ్యో' పాటపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# 'నా వైఫ్ మిస్సింగ్'.. అసలు ఆమెకు ఏమైంది?

### ఊహించని మలుపులతో ఉత్కంఠ రేపుతున్న టీజర్

**హైదరాబాద్, అక్టోబర్ 7 (స్పంద న్యూస్):** భార్య కనిపించడం లేదంటూ ఓ భర్త పోలీస్ స్టేషన్‌కు వెళ్తాడు.. కానీ ఆమె నిజంగానే అదృశ్యమైందా? ఇంటి నుంచి వెళ్లిపోయిందా? ఆమెకు ఏదైనా జరిగిందా? లేక ఈ కథ వెనుక భర్తకే తెలియని రహస్యం ఉందా?.. ఇలా వరుస ప్రశ్నలు రేకెత్తిస్తూ 'నా వైఫ్ మిస్సింగ్' టీజర్ ఆసక్తి పెంచుతోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ అక్టోబర్ 22 నుంచి 'ఆహా'లో ప్రసారం కానుంది. 'కొత్త బంగారు లోకం'తో యువత మనసులు గెలుచుకున్న వరుణ్ సందేశ్–శ్వేతా బసు ప్రసాద్ జోడీ దాదాపు 18 ఏళ్ల తర్వాత మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అయితే ఈసారి ప్రేమ కథతో కాకుండా సస్పెన్స్, మిస్టరీతో నిండిన వెబ్ సిరీస్‌తో అలరించేందుకు సిద్ధమైంది. 'నా వైఫ్ మిస్సింగ్'లో వరుణ్ సందేశ్ సాధారణ బ్యాంకు ఉద్యోగి 'బాలు' పాత్రలో కనిపించనుండగా, ఆయన భార్య పాత్రను శ్వేతా బసు ప్రసాద్ పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో పెళ్లి తర్వాత తన భార్య కనిపించడం లేదంటూ బాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం కథకు కీలక మలుపుగా కనిపిస్తోంది. అక్కడి నుంచే అసలు ఉత్కంఠ మొదలవుతుంది. ఆమెకు ఏమైంది? స్వచ్ఛందంగా వెళ్లిపోయిందా? ఏదైనా ప్రమాదం జరిగిందా? ఈ వ్యవహారంలో భర్త పాత్ర ఏంటి?.. అనే అనుమానాలను టీజర్ రేకెత్తిస్తోంది. ఊహించని మలుపులతో కథను నడిపించనున్నట్లు టీజర్ సంకేతాలిస్తోంది. 'అనుమానం.. అవమానం.. అవకాశం..' అనే ఆసక్తికరమైన ప్రచార వాక్యంతో వస్తున్న ఈ సిరీస్‌ను తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 22 నుంచి ప్రసారం చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



"This newspaper is published by **JAMMUGANI MOHAN** from D.No. 13-19 Selapadu, Guntur, Andhrapradesh - 522213. on behalf of AK PUBLICATIONS, Editor by **JAMMUGANI MOHAN** and printed by JANAPATI VENKATA RAMESH BABU at D.NO. 5-74A, GANGIREDDY PALEM, BELLAMKONDA, GUNTUR, ANDHRA PRADESH - 522411." **PRGI NO: APMUL/26/A3106**. Email: epaper.spandanews@gmail.com , Cell: **94908 24686**

## కస్తూరిబా బాలికల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

### విద్యార్థినుల అవసరాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: రామ శేషగిరిరావు



నరసరావుపేట, అక్టోబర్ 07 (స్పంద న్యూస్):స్థానిక పెద్ద చెరువు సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి ఎంఏఎం విద్యాసంస్థల అధినేత, రెడ్ క్రాస్ సొసైటీ, మానవత సేవా సంస్థల చైర్మన్ డాక్టర్ మేదరమెట్ల శేషగిరిరావు సౌజన్యంతో రూ. 10,000 విలువైన సీలింగ్ ఫ్యాన్లను ఉచితంగా అందజేశారు. మానవసేవ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది వంకాయలపాటి రవి చేతుల మీదుగా బుధవారం ఈ ఫ్యాన్లను పాఠశాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ పాఠశాలలో ఫ్యాన్ల కొరత ఉన్న విషయాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఉష తమ దృష్టికి తీసుకురాగానే, విద్యార్థినుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే వీటిని సమకూర్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చదువుకోవాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఎవరికైనా నిజమైన ఆపద లేదా అవసరం ఉంటే మానవసేవ ఛారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదిస్తే, వారి ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. సకాలంలో స్పందించి బాలికల అవసరాన్ని తీర్చిన శేషగిరిరావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవసేవ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, హెచ్ఎం ఉష మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకూరపాడు సెక్టార్ పరిధిలోని పోషకాహారం అలవాట్లలో మార్పు తేవాలి

### సూపర్వైజర్ హిమంబి



పెద్దకూరపాడు అక్టోబర్ 7( స్పంద) గ్రామం 8వ అంగన్వాడీ సెంటర్ నందు అంగన్వాడీ ఉత్సవం ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలనాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె ముంతాజ్ హాజరయ్యారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన గురించి తల్లులకు వివరించారు .ఆహారపు అలవాటులలో మార్పు తేవాలని, పోషకాహారం ఆవశ్యకత గురించి వివరించారు. సూపర్వైజర్ షేక్ హిమంబి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో తల్లులు పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని సలహాలు సూచనలు ఇచ్చారు .ఈ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి ,ఎస్.కె నజీరున్, స్రవంతి, కార్యకర్తలు గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## సూపర్ 12 ప్రణాళికను విద్యార్థులు వినియోగించుకోవాలి....

### విద్యాశాఖ అధికారి సలీం భాష

గుంటూరు అక్టోబర్ 07(స్పంద న్యూస్ )గుంటూరు జిల్లాలోని పదో తరగతి విద్యార్థులతో పాటు ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు దసరా సెలవులను ఏ విధంగా వినియోగించుకోవాలో సూపర్ 12 ప్రణాళికను జిల్లాలోని వివిధ సబ్జెక్టులలో నైపుణ్యము గల ఉపాధ్యాయులచే డిసిఇబి ఆధ్వర్యంలో ప్రణాళికను ఏర్పాటు చేసి ఈ రోజు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆవిష్కరించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ మెటీరియల్ను అన్నిజిల్లా లోని అన్ని పాఠశాలలఉపాధ్యాయులకు అందజేయున్నట్లు, జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సూపర్ 12 ప్రణాళికను ఉపయోగించుకునే విధంగానూ,పదో తరగతి విద్యార్థులు గ్రేట్ ల వారీగా విభజించి ఆయా గ్రేడ్ల వారికి సంబంధించిన సిలబస్ కూడా రూపొందించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా అన్నారు అతి తక్కువ సమయంలో డి సి ఈ బి సెక్రటరీ కె విజయభాస్కర్ ఆధ్వర్యంలో అనుభవం గల ఉపాధ్యాయులతో ఈ మెటీరియల్ తయారు చేయటం పట్ల శ్రీ సలీం భాషవారిని అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల సబ్జెక్ట్ నిపుణులు పాల్గొన్నారు



# భారమైన పశువు



యడ్లపాడు, అక్టోబర్ 8( స్పంద న్యూస్) దేశానికి పట్టు గొమ్మలు గ్రామాలే అనే నానుడి ఒకప్పటిది. కానీ నేడు దానికి పూర్తి భిన్నంగా పరిస్థితి తయారయింది. ఇందుకు ప్రధాన కారణం పంటలు సరిగా పండగ పోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడం, పెట్టుబడి పెరిగిపోవడం, రసాయనక ఎరువులతో భూమి ఆరోగ్యం పాడవడం, సేంద్రీయ ఎరువులు వచ్చే మార్గమైన పశుపోషణ పెనుబారంగా మారటమే. వర్షాభావ పరిస్థితుల కారణంగా పశుగ్రాస కొరత ఏర్పడి రైతులకు పశు పోషణ భారంగా మారింది. దీనికి తగ్గట్టు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రైతులకు పండిన పంటకు సరైన ధర లేక పోవడం,పంట దిగుబడి సరిగా రాని కారణంగా అప్పులు తీర్చడానికి దుక్కి దున్నే పశువులను పాలిచ్చే వాటిని కూడా అమ్మ వలసిన పరిస్థితి ఏర్పడింది. పెరిగిన పశుగ్రాస రేట్లు తట్టుకోలేక పాడి పశువులను అమ్మక తప్పడం లేదు. ఇదే అదునుగా కొంతమంది వ్యాపారస్తులు కృత్రిమ పాలను తయారు చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి గ్రామాల్లోని రైతులకు సబ్సిడీ ద్వారా స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండే పశువులను అందించగలిగితే కనీసం పల్లెల్లో గ్రామాల్లో నివసిస్తున్న వారికి చేదోడు వాదోడుగా సహాయం చేసినట్లు అవుతుంది. పశు సంపద పెంచినట్లయితే పంట పొలాలకు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడే దిశగా అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని ప్రజలు కోరుకుంటున్నారు. దేనికి అనుగుణంగా గ్రామాల్లో ప్రభుత్వ డైరీ కేంద్రాలను ఏర్పాటు చేసి పాలు కొనుగోలు చేసినట్లయితే పాడి పరిశ్రమ దారులకు, పాలు కొనుగోలుదారులకు లాభ దాయకంగా ఉంటుంది. మరల గ్రామాలు కళ కళ లాడుతూ ఉండాలంటే పాడి పరిశ్రమను ప్రభుత్వం సహకారం అందించే విధంగా కృషి చేయాలని ప్రజాభిప్రాయం.

## మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి పై చర్యలు తీసుకోవాలి - సిఐటియు నాయకులు



కొల్లూరు,07 స్పంద న్యూస్:కొల్లూరు మండలం అంగన్వాడి సెంటర్లలో ఉన్న సమస్యలపై వినతి పత్రాన్ని బాపట్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సువర్ణ జ్యోతి తీసుకోలేదని సిఐటియు నాయకులు మనోజ్ కుమార్, సుబ్బారావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూఅంగన్వాడీలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని కోరారన్నారు. దీనిపై ఎటువంటి సమాధానం చెప్పకుండా కనీసం వినతి పత్రం కూడా తీసుకోకుండా తిరస్కరించారన్నారు. ఒక రాజకీయ నాయకురాలిగా మాట్లాడారన్నారు అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పిడి సువర్ణ జ్యోతి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన మధుసూదన్ నాయుడు



పుంగనూరు అక్టోబర్ 7 స్పంద న్యూస్ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మధుసూదన్ నాయుడు ఏడుగురు లబ్ధిదారులకు రూ.4.30 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

వైద్య చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని మధుసూదన్ నాయుడు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సహాయం అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మధుసూదన్ రాయల్, సయ్యద్ సుహేన్ బాషా, మనోజ్, సందీప్, జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి, సుబ్రహ్మణ్యం రాజు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్ర

### వికసిత్ భారత్ నిర్మాణమే మనందరి లక్ష్యం: ఉప్పలపాటి శ్రీనివాసరాజు

గుంటూరు అక్టోబర్ 7 స్పంద న్యూస్ :: ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి యాత్ర' నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన యాత్రను బీజేపీ రాష్ట్ర హెడ్‌క్వార్టర్స్ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ప్రారంభించారు. అరండల్‌పేట యోగి భవన్‌లో ప్రధాని ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం కార్యకర్తలు వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. యోగి భవన్ నుంచి ప్రారంభమైన యాత్ర లైబ్రరీ, అరండల్‌పేట 10వ లైన్ మీదుగా లాడ్జి సెంటర్‌లోని వాజ్‌పేయి సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ దేశ ప్రజల విశ్వాసం, సహకారంతో సాగిన ప్రయాణమని అన్నారు. ప్రతి కార్యకర్త సేవాభావంతో దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనకు ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని అన్నారు. సేవా జ్యోతి ప్రతి కార్యకర్తలో సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యతను వెలిగించే సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గర్భిణీలు సమతుల ఆహారం తీసుకోవాలి

కర్లపాలెం అక్టోబర్ 7 స్పంద న్యూస్. గర్భిణులు సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చని ప్రాథమిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. కర్లపాలెం ఇందిరానగర్ లోని ఉర్దూ స్కూల్ పక్కన ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం, అంగన్‌వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భవతులకు శ్రీమంతం చేశారు. ఎంఈఓ 1 మనోరంజని మాట్లాడుతూ గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. ఎంఇఓ 2 విజయశ్రీ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి ,మాజీ ఉపసర్పంచ్ పటాన్ అహ్మద్ బాషా,అంగన్‌వాడీ కార్యకర్త ధనలక్ష్మి ,గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# చినగార్లపాడు గ్రామంలో విస్తృత కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేసిన పోలీసు శాఖ.**

కారంపూడి, అక్టోబర్ 7, ( పల్నాడు జిల్లా) స్పంద న్యూస్ : - పల్నాడు జిల్లాలో నేరాలు నియంత్రణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి,ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా కారంపూడి మండలం చిన్నగార్లపాడు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో గురజాల సబ్ డివిజన్ పరిధిలోని ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్ల తో పాటు మొత్తం 53 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనుమానాధస్పద వ్యక్తులను, వాహనాలను నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల లో సరియైన పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లుగాను, ఆయా వాహనాల యజమానుల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లుగాను సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ తెలియజేశారు.

**ప్రజల అవగాహన కొరకే ఈ ఆపరేషన్.**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అరాచక శక్తులు ప్రబలకుండా స్థానిక ప్రజలతో పోలీసు శాఖ వారు మమేకమై నేరాల నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యులుగా చేయటమే ముఖ్య ఉద్దేశమని వివరించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచనలు చేశారు.

అదేవిధంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేసే సమయంలో భద్రత కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్



వినియోగించాలని, మహిళల భద్రత, మరి ముఖ్యంగా బాలల భద్రత, పి ఓ సి ఎస్ ఓ చట్టంపై అవగాహన కల్పించడం, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ మాట్లాడారు.

ఇక ముందు కూడా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు మరియు ఆపరేషన్ త్రిశూల్ మరియు ప్రజా అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి ఎస్సై వాసు, దుర్గి ఎస్సై బి.గోపాల్, రెంటచింతల, గురజాల టౌన్, గురజాల రూరల్ ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ విరుపాక్షి మారెమ్మ ఆలయంలో నవరాత్రి ఏర్పాట్లు



పుంగనూరు అక్టోబర్ 7 స్పంద న్యూస్ : పాత బస్టాండ్ సమీపంలోని శ్రీ విరుపాక్షి మారెమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఆలయ ప్రాకార గోపురాలను శుభ్రం చేసి, ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రపరిచి అలంకరణ పనులు చేపట్టారు.నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వివిధ రకాల అలంకరణలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మురళి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## పీఎంఎంవీవైతో తల్లుల ఆరోగ్యానికి రక్షణ.. బాల్యానికి భద్రత



కొల్లూరు, అక్టోబరు 7 స్పంద న్యూస్ : ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంతో తల్లుల ఆరోగ్యానికి రక్షణ, చిన్నారుల భవిష్యత్తుకు భద్రత లభిస్తుందని బాపట్ల జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సువర్ణ అన్నారు. కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో తొమ్మిదో జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణులకు సీమంత కార్యక్రమం నిర్వహించి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లతో సమావేశమైన సువర్ణ.. మాతా శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. రికార్డులు, ఆన్‌లైన్ వివరాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, సూపర్‌వైజర్లు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నారుల్లో చిన్ననాటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించడమే పోషణ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని సువర్ణ తెలిపారు.కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మీదేవి, సూపర్‌వైజర్లు సునీత, ఫజరున్నిసా, సంపూర్ణ, శకుంతల, విజయలక్ష్మి, నాంచారమ్మ, పద్మావతి, అమృతవాణి, రజని, బీపీసీ యోగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు చూపిన వాస్తవ విస్తీర్ణం మేరకే భూ సమీకరణ



గుంటూరు, అక్టోబరు 7 (స్పంద న్యూస్): రైతులు వాస్తవంగా చూపిన విస్తీర్ణం మేరకే భూ సమీకరణలో భూములు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. అమరావతి రెండో విడత భూ సమీకరణలో భాగంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు.రీ సర్వే, పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగా వాస్తవంగా ఉన్న భూమినే భూ సమీకరణలో తీసుకుంటామని తెలిపారు. రైతులు స్పష్టమైన హద్దులను సంబంధిత పత్రాల ఆధారంగా చూపించాలని సూచించారు. డొంక రహదారులు, ప్రభుత్వ భూములు కలిసిన భూముల్లోనూ వాస్తవ విస్తీర్ణాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, ప్రభుత్వ భూమిని కలిపి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డీఓ కె. శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, తహసీల్దార్ హరిబాబు, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు దక్కని నష్టపరిహారం



పుంగనూరు అక్టోబర్ 7(స్పంద న్యూస్ ): సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం తమ వ్యవసాయ భూములను ఇచ్చి 15 ఏళ్లు గడిచినా ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని పుంగనూరుకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు తమ సమస్యను వెల్లడిస్తూ అధికా రులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ట్యాంక్ నిర్మాణంలో భాగంగా సర్వే నంబర్ 375/2లో జి. చిన్నరెడ్డప్పరెడ్డి, జి. వెంకటరామిరెడ్డికి చెందిన ఎకరం ఐదు సెంట్ల వ్యవసాయ భూమిని వినియోగించినట్లు రైతులు తెలిపారు. నష్టపరిహారం కోసం పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తమకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుంటూరు జిల్లా పోలీసు లోగో ఆవిష్కరణ

**ప్రత్యేక గుర్తింపుతో జిల్లా పోలీసు సేవలు**

గుంటూరు, అక్టోబరు 7(స్పంద న్యూస్ ):: గుంటూరు జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేకంగా రూపొందించిన పోలీసు లోగోను జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆవిష్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ల డీఎస్పీలు, మహిళా పోలీసు డీఎస్పీ, సీసీఎస్ డీఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ.. ఇకపై జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది విధుల్లో ఈ లోగోను ధరించాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై మరింత అవగాహన కల్పించేందుకు ఈ లోగో దోహదపడుతుందని తెలిపారు.

## ఏపీ హజ్--2027 సేవా సహాయకుల ముఖాముఖి

**78 మంది నుంచి 19 మందిని ఎంపిక చేయనున్న కేంద్ర హజ్ కమిటీ**

మంగళగిరి, అక్టోబరు 7 (స్పంద న్యూస్ ):: హజ్--2027 యాత్రకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన లి78 మంది సేవా సహాయకులు (స్టేట్ హజ్ ఇన్‌స్పెక్టర్లు)లికు బుధవారం వడ్డేశ్వరంలోని సీఈడీఎం కార్యాలయంలో ముఖాముఖి పరీక్షలు నిర్వహించారు. భారత హజ్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షుడు హాజీ షేక్ హసన్ భాష, ఈవో అబ్దుల్ ఖాదర్ పర్యవేక్షణలో పత్రాల పరిశీలన, ముఖాముఖి పరీక్షలు చేపట్టారు. మార్కుల ఆధారంగా వీరిలో 19 మందిని కేంద్ర హజ్ కమిటీ ఎంపిక చేయనుంది.కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీహెచ్ శ్రీధర్, వక్ఫ్ బోర్డు సీఈవో యాకూబ్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్రలో సేవా సహాయకులు అధికారులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తూ హాజీలకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు.రాష్ట్రంలో హజ్ హౌస్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. విజయవాడను అధికారిక హజ్ ఎంబార్కేషన్ పాయింట్‌గా కేంద్రం ఆమోదించిందని, అక్కడి నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి హాజీకి రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ ఆబిద్, కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందులతో పండించే ఆహారంతో కుక్కలకు మూత్రపిండాల్లో రాళ్లు వైద్యుల హెచ్చరిక

చిలకలూరిపేట అక్టోబర్ 7 మనసులో మాట మనుషులతో పాటు మనం తినే కల్తీ ఆహారం, మందులతో పండించే కూరగాయలు, పండ్లు పెంపుడు కుక్కలకు పెట్టడం వల్ల వాటికి కూడా యూరినరీ బ్లాడర్ లో రాళ్లు ఏర్పడి తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని పశు వైద్యులు హెచ్చరిస్తున్నారు.తాజాగా చిలకలూరిపేటకు చెందిన న్యాయవాది, తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు పెంపుడు కుక్క "డాకీ" కి ఇదే సమస్య ఎదురైంది.మూత్ర విసర్జనలో ఇబ్బంది పడుతున్న "డాకీ" ని విజయవాడలోని ఎన్టీఆర్ వెటర్నరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించగా, అక్కడ డాక్టర్ కామినేని శ్రీనివాసరావు పరీక్షించి శస్త్రచికిత్స చేశారు.ఈ ఆపరేషన్ లో "డాకీ" యూరినరీ బ్లాడర్ నుండి సుమారు 50కి పైగా పెద్ద సైజు రాళ్లు, 20కి పైగా చిన్న చిన్న రాళ్లు మొత్తం 70కి పైగా రాళ్లను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం కుక్క ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.కాగా, "డాకీ" గతంలో బెంగళూరులో జరిగిన కుక్కల పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్న జాతి కుక్కగా గుర్తింపు పొందింది.పెంపుడు కుక్కల యజమానులకు సూచన మనుషులు తినే ఉప్పు, కారం, నూనె ఎక్కువగా ఉన్న ఆహారాన్ని, మందులు కొట్టిన కూరగాయలను కుక్కలకు పెట్టకూడదని, వాటికి ప్రత్యేకమైన సమతుల్య ఆహారం మాత్రమే ఇవ్వాలని పశు వైద్యులు సూచిస్తున్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: మెండు మహేంద్ర భాస్కరరావు

పి వి పాలెం అక్టోబర్ 7 స్పంద న్యూస్ : బ్యాంకు అధికారులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందు కు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఐ ఎన్ టి యూ సి అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు డా. జి. సంజీవరెడ్డి కోరినట్లు ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బ్యాంకులకు వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని, అవసరమైతే పని దినాల్లో పని గంటలను సర్దుబాటు చేయాలని డా. సంజీవరెడ్డి కోరినట్లు తెలిపారు.అలాగే బ్యాంకు ఉద్యోగులందరికీ వివక్ష లేకుండా లాభాల ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారన్నారు.ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల హక్కులు, న్యాయమైన ప్రయోజనాలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరినట్లు భాస్కరరావు తెలిపారు.

## పోలీసులకు ఫిర్యాదు - క్రిమినల్ కేసులు



చిలకలూరిపేట అక్టోబర్ 7 స్పంద న్యూస్మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మున్సిపల్ శానిటరీ కార్మికులను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని కొందరు వడ్డీ వ్యాపారులు, మున్సిపల్ కార్మికుల వద్ద నుండి ఏటీఎం కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకాలు మరియు పాన్ కార్డులను తమ వద్ద అట్టిపెట్టుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారని ఆయన తెలిపారు. కార్మికుల ఖాతాల్లో నెలవారీ జీతం పడిన వెంటనే, వడ్డీ వ్యాపారులు ఏటీఎం కార్డుల ద్వారా మొత్తం డబ్బును డ్రా చేసుకుంటున్నారని, దీనివల్ల కార్మికులు కనీసం ఇంటికి కావాల్సిన నిత్యావసర సరుకులు కూడా కొనుక్కోలేని దయనీయ పరిస్థితికి నెట్టబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గమైన చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, కార్మికుల కార్డులు తీసుకున్న వారు వెంటనే వాటిని తిరిగి ఇచ్చేయాలని ఆయన హెచ్చరించారు. అప్పు ఇచ్చిన వారు పద్ధతి ప్రకారం వసూలు చేసుకోవాలి కానీ, ఇలా ఏటీఎంలు, పాస్ బుక్ లు లాక్కోవడం నేరమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీసులకు సమాచారం అందించామని, కార్డులు తిరిగి ఇవ్వని వడ్డీ వ్యాపారులపై క్రిమినల్ కేసులు ఫైల్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## వైభవంగా స్వాములకు అన్నదానం

**-ఎస్ఐ అనిల్ కుమార్, జనసేన నేత మండలనేని చరణ్ తేజలకు ఘన సత్కారం**



చిలకలూరిపేట అక్టోబర్ 7 స్పంద న్యూస్ నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో సుమారు 450 మంది మాలధారణ చేసిన స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్, జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎస్ఐ అనిల్ కుమార్ స్వయంగా తన చేతుల మీదుగా స్వాములకు అన్నప్రసాద వితరణ చేసి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడి నిర్వాహకులు ఎస్ఐ అనిల్ కుమార్, జనసేన యువ నేత మండలనేని చరణ్ తేజలను శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ల

## గణపవరం సచివాలయం ఆకస్మిక తనిఖీ



కర్లపాలెం అక్టోబర్ 7 స్పంద న్యూస్. కర్లపాలెం మండలం గణపవరం, పాత నందాయపాలెం గ్రామ సచివాలయాన్ని స్వర్ణ గ్రామం జిల్లా అధికారి రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, కార్యాలయ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు గంభూషియా చేపలు

పుంగనూరు అక్టోబర్ 7 స్పంద న్యూస్ : దోమల వృద్ధిని నియంత్రించి మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు పుంగనూరులోని పుంగమ్మ చెరువు, సుబ్బమ్మ చెరువు, నక్కబండ చెరువుల్లో గంభూషియా చేపలను బుధవారం విడుదల చేశారు. జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ జయంత్‌సాయి, సబ్‌యూనిట్ అధికారి జి. గంగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.నీటిలోని దోమల లార్వాలను గంభూషియా చేపలు తినడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని డాక్టర్ జయంత్‌సాయి తెలిపారు.



## బహిరంగంగా మద్యం సేవించిన 14మందికి జరిమానా

చిలకలూరిపేట అక్టోబర్ 7 స్పంద న్యూస్పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న 14 మందికి స్థానిక న్యాయస్థానం ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 14,000 జరిమానా విధించింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

చిలకలూరిపేట పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన 14 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి, చిలకలూరిపేట కోర్టులో హాజరుపరిచారు.కేసును విచారించిన రెండో తరగతి మేజిస్ట్రేట్ (సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్) షేక్ మహబూబ్ సుభాని నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున, మొత్తం రూ. 14,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, నిర్మానుష్య ప్రాంతాల్లో మద్యం సేవించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు: రేడియం డ్రమ్స్, టైర్లు ఏర్పాటు

చిలకలూరిపేట అక్టోబర్ 7 స్పంద న్యూస్: జిల్లా ఎస్పీ జగదీష్ ఆదాహళ్లి ఆదేశాల మేరకు, నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సుబ్బ నాయుడు, రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మద్దిరాల గ్రామ పరిధిలోని నవోదయ స్కూల్ సమీపంలో, లింగంగుంట్ల గ్రామ జంక్షన్ వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.వాహనదారులకు రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్స్, టైర్లను జిగ్ జాగ్ పద్ధతిలో రోడ్డుపై ఏర్పాటు చేశారు. దీనివల్ల వాహనాల వేగం తగ్గి ప్రమాదాలను అరికట్టవచ్చని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీటు బెల్టు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.

## సేవ్ డెమోక్రసీ - నా ఓటు, నా భవిష్యత్తు

గుంటూరు, అక్టోబర్ 07:(స్పంద న్యూస్)రాజ్యాంగంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతి ఇంటి నుంచి ఒక సైనికుడై పోరాడాలని పిలుపునిస్తూ ఈరోజు గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ చీూఖ× కో-ఆర్డినేటర్ షేక్. కరీం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చీూఖ× కో-ఆర్డినేటర్ షేక్. కరీం, మీడియా సమావేశంలో మాట్లాడుతూ..."ఈరోజు దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. దేశంలో ఓటు చోరీ జరుగుతోంది. మహదేవపురా లాంటి ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు చేర్చారని మన నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు ఆధారాలతో సహా బయటపెట్టారు. ఇది కేవలం ఓట్ల అక్రమం కాదు, ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న బహిరంగ దాడి.ా×= పేరుతో కుట్ర:ఎలక్షన్ కమిషన్ ా×= - ాజూవఎఖుశ్రీ ×త్వఅంఱజవ =వజఅంఱశీఅ పేరుతో నిజమైన ఓటర్లను తొలగిస్తోంది. బీహార్ లో మొదలుపెట్టిన ఈ కుట్రను ఇప్పుడు దేశమంతా అమలు చేస్తున్నారు.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 13 కోట్ల 14 లక్షల మందిలి ఓటర్ల పేర్లను తొలగించారు. ఇది చిన్న విషయం కాదు, 13 కోట్ల మంది గొంతు నొక్కడమే. 13 కోట్ల మంది భవిష్యత్తుతో ఆడుకోవడమే.మన ాూా లోనే 44 లక్షల ఓట్లు మాయం: మన ఆంధ్రప్రదేశ్ లోనే ఏకంగా 44 లక్షల ఓట్లు తొలగించారు. మన ఇంటి పక్కన ఉన్న పేదోడి ఓటు, కాలేజీకి వెళ్లే విద్యార్థి ఓటు, పొలంలో పని చేసే రైతు ఓటు మాయం అయింది. దీనిపై మనమే ప్రశ్నించాలి.ఓటు లేకపోతే ఉద్యోగం ఎలా వస్తుంది? ఏటా 2 కోట్ల ఉద్యోగాలు అన్న హామీ ఏమైంది? జాబ్ క్యాలెండర్ ఎక్కడ? యువతను ఓటు లేకుండా చేసి, ఉద్యోగం లేకుండా చేసి రోడ్డున పడేయాలని చూస్తున్నారు.అందుకే చీూఖ× పిలుపునిస్తోంది - 'నా ఓటు, నా భవిష్యత్తు'. ప్రతి విద్యార్థి తన ఓటును కాపాడుకోవాలి. ప్రతి ఇంటి నుండి ఒకరు రాజ్యాంగ పరిరక్షణకు సైనికుడిగా మారాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మదన్, మీరవలి, అర్షద్, షాహిల్, సలాం, ఖాజా, నాగుర్, రహ్మాన్ , తదితరులు పాల్గొన్నారు.

